నవతెలంగాణ
వరంగల్, హనుమకొండ, జనగామ
మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి
సోమవారం 29 మే 2023 | 1

పురాతన ఆలయాలను సంరక్షించుకోవాలి

కోట గుళ్ళు ధర్మకర్త ఏవీఎల్ఎన్ రావు



నవతెలంగాణ-గణపురం

పురాతన ఆలయాల సంరక్షణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని గణపేశ్వరాలయం కోటగుళ్ళు ధర్మకర్త వెంకట లక్ష్మి నరసింహారావు పావన రాజ్యలక్ష్మి దంపతులు అన్నారు. ఆదివారం ఆలయంలో వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాకతీయులు నిర్మించిన కట్టడాలను భావి తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అనం తరం ఆలయ అర్చకులు నరేష్ వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.

సైబర్ నేరాలపై పోలీసుల అవగాహన




నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ ఉమ్మడి మండలంలోని బొడాయి గూడెం క్రాస్ రోడ్‌లో ఆదివారం పలిమెలఎస్సై అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. సైబర్ మోసాలపై అవగాహన కల్పించారు. ఇటీవల పెరిగిపోయిన మల్టీ లెవెల్ మార్కెటింగ్ మోసాలపై, ఫేక్ కాల్స్‌కి ఓటిపిలు కానీ, పాస్వర్డ్‌లు కానీ,ఇతరులతో పంచుకోవడం వంటివి చేయొద్దని సూచించారు. ఎవరైనా ఇటువంటి వాటి బారిన పడితే వెంటనే పోలీస్‌లకి సమాచారం అందించాలన్నారు. ఇటీవలి కాలంలో మొబైల్ ఫోన్స్ మిస్సింగ్ కేసులు పెరిగిపోవడంతో సీఈఐఆర్ పోర్టల్ పై అవగాహన కల్పించారు. ఇలాంటి వాటిపైన వెంటనే స్పందించి టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి కాల్ చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో సివిల్, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

కార్యకర్తలే నా బలం... కార్యకర్తలు నా కుటుంబ సభ్యులు

ఆత్మీయ సమ్మేళన సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర



నవతెలంగాణ-రేగొండ

బీఆర్ఎస్ కార్యకర్తలే నా బలం, నా కుటుంబ సభ్యులు అని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఎస్ఎల్ఎన్ గార్డెన్‌లో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన సమావేశం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, వరంగల్ రూరల్ జెడ్పీ చైర్పర్సన్ గండ్ర జ్యోతి అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి హాజరై మాట్లాడుతూ గత ఆంధ్ర పాలకుల కాలంలో తెలంగాణ అభివద్ధికి నోచుకోలేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కెసిఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును మూడు సంవత్సరంలో పూర్తి చేయడం వల్ల సాగు త్రాగునీకు కొదవ లేకుండా పోయిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలుపరుస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. దేశంలో ఎక్కడ అమలుపరచని సంక్షేమ పథకాలను తెలంగాణ రాష్ట్రంలో అమలు పరుస్తూ అన్ని రాష్ట్రాలు తెలంగాణ వైపు చూసేలా పరిపాలన కొనసాగిస్తున్నారని అన్నారు. రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్తును అందిస్తూ, కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందడం వల్ల రాష్ట్ర ధాన్యకారంగా, అన్నపూర్ణ రాష్ట్రంగా ఏర్పడిందని అన్నారు. రైతుల పండించే వరి ధాన్యాన్ని కొనుగోలును వారం రోజుల్లో పూర్తి చేస్తామని రైతులు ఎలాంటి అధైర్య పడవద్దు అని అన్నారు. రైతును రాజు చేయడమే ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యంగా పనిచేస్తున్నారని అన్నారు. రైతు సంక్షేమం కొరకు రైతుబంధు రైతు బీమా ఉచిత విద్యుత్తును అందిస్తున్నారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును మూడు సంవత్సరాల కాలంలో పూర్తిచేసి తెలంగాణ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపారని ఆయన అన్నారు. భూపాల్ పల్లి నియోజకవర్గంలో అనేక నిధులు తీసుకువచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి పరుస్తున్నామని తెలిపారు. మండలాల్లోని ప్రతి గ్రామంలో అంతర్గత రోడ్లు సైడ్ డ్రైనేజ్, డంపింగ్ యార్డులు మొదలగు పనులకు అనేక నిధులను మంజూరు చేసి గ్రామాలను అభివద్ధి పథంలో నడిపిస్తున్నామని తెలిపారు. ప్రతి కార్యకర్త నా కుటుంబ సభ్యులుగా భావిస్తూ అనేక సేవలు చేస్తున్నామని పదిమందికి ఉపాధి కల్పించేలా జీఎంఆర్ ట్రస్ట్ ను జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసి అనేక పోటి పరీక్షలకు అధ్యాపకులచే ఉచితవిద్య బోధనను అందిస్తున్నామని అన్నారు. కార్ డ్రైవింగ్ నేర్పించడంతోపాటు ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ కార్డులను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో మూడోసారి హైట్రిక్ గా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకివస్తుందని కాబోయే ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో భూపాలపల్లి గడ్డపై బీఆర్ఎస్ జండా ఎగిరే వేయడానికి గ్రామాల్లో ప్రతి కార్యకర్త కంకణబద్ధులై పని చేయాలని దిశనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ మాజీ జడ్పీ చైర్పర్సన్ సాంబారి సమ్మారావు ఎంపీపీ లక్ష్మీ రవి జెడ్పిటిసి విజయ స్థానిక ఎంపిటిసి సుమలత బిక్షపతి, రైతు సమన్వయ సమితి జిల్లా కోఆర్డినేటర్ మహేందర్ పిఎ సిఎస్ చైర్మన్ విజన్ రావు, వైస్ ఎంపీపీ ఉమారాణి విద్యాసాగర్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ పాపిరెడ్డి, సర్పంచులు నారాయణరెడ్డి, శ్రీనివాసరావు రంజిత్ సంతోష్ తిరుపతి రెడ్డి, బి ఆర్ఎస్ రేగొండ గోరుకొత్తపల్లి మండలాల అధ్యక్షులు రాజేందర్ సంతోష్ రేగొండ టౌన్ అధ్యక్షులు బిక్షపతి, నాయకులు ఉమేష్ గౌడ్ శంకర్, కిరణ్, శ్రీనివాస్, రాజయ్య ప్రశాంత్ రావు, రజనీకాంత్, అశోక్ రెడ్డి, నరేష్, వివిధ గ్రామల సర్పంచులు ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.




తెలంగాణ దశాబ్ధి ఉత్సవాలపై మంత్రి ఎర్రబెల్లి సమీక్ష

హాజరైన ప్రజాప్రతినిధులు అధికారులు


నవతెలంగాణ-సుబేదారి

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు 2014 -2023 సందర్భంగా జూన్ 2వ తేదీ నుండి 22 వరకు జరిగే కార్యక్రమాలపై హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు దశాబ్ది ఉత్సవాలపై సమీక్షించారు.. ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని, అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్, శాసన మండలి వైస్ చైర్మన్ బండా ప్రకాష్, ప్రభుత్వ చీఫ్ విప్ వినయ్ భాస్కర్, సీపీ ఏవి రంగనాథ్, హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్,వరంగల్ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్యజెడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి, నగర మేయర్ గుండు సుధారాణి, శాసనసభ్యులు ఆరూరి రమేష్, నన్నపునేని నరేందర్, పెద్ది సుదర్శన్ రెడ్డి, చల్లా ధర్మా రెడ్డి, డాక్టర్ టి. రాజయ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య ,అదనపు కలెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీలకు కేటాయించిన

భూమి అప్పగించాలి

జర్నలిస్ట్ యునియన్ సిఎం కు వినతి



నవతెలంగాణ-హనుమకొండ

వరంగల్ నగరంలోని కాకతీయ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ, ఏకశిలా హౌసింగ్ సొసైటీ లకు దశాబ్దం క్రితం ప్రభుత్వం కేటాయించిన భూములను సత్వరం సొసైటీలకు అప్పగించి జర్నలిస్టుల సొంత ఇంటి కలను ఈ దశాబ్ది ఉత్సవాల్లో నెరవేర్చాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు కు కాకతీయ, ఏకశిలా జర్నలిస్టు హౌసింగ్ కోపరేటివ్ సొసైటీలు విజ్ఞప్తి చేశాయి. ఈ విషయంలో వరంగల్ జిల్లా మంత్రులు, ప్రతినిధులు చొరవ చూపాలని సొసైటీలు కోరాయి. ఆదివారం హనుమకొండ ప్రెస్ క్లబ్ లో కాకతీయ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు ఎం. రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన జరిగిన రెండు సొసైటీల ఉమ్మడి సమావేశంలో కాకతీయ జర్నలిస్టు హౌసింగ్ కోపరేటివ్ సొసైటీ కార్యదర్శి సిహెచ్ సోమనరసయ్య, ఉపాధ్యక్షులు వీ. రమేష్ బాబు, డైరెక్టర్ బీ. దయాసాగర్, ఏకశిలా హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు పి. శివకుమార్ కార్యదర్శి బీఆర్ లెనిన్, కార్యవర్గ సభ్యులు గడ్డం కేశవమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెండు సొసైటీల బాధ్యులు మాట్లాడుతూ 2009లో రాష్ట్ర ప్రభుత్వం కాకతీయ జర్నలిస్టు హౌసింగ్ కోఆపరేటివ్ సొసైటీకి కాజీపేట జాగీర్ సర్వేనెంబర్ 27 లో 4.20 ఎకరాలు భూమి కేటాయిస్తూ జీవో నెంబర్ 228 ను 2009 ఫిబ్రవరి 21న ప్రభుత్వం జారీ చేసింది. అలాగే ఏకశిలా జర్నలిస్టు హౌసింగ్ కోపరేటివ్ సొసైటీకి చింతగట్టులో 10.31 ఎకరాలు కేటాయిస్తూ జీవో నెంబర్ 301 ను 2009 ఫిబ్రవరి 26న ప్రభుత్వం జారీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రభుత్వం జీవోల ద్వారా ద్వారా కేటాయించిన స్థలాలను సొసైటీలకు అప్పగించాలని కొన్నేళ్లుగా ప్రభుత్వ పెద్దలకు పలుమార్లు విన్నవించినట్లు తెలిపారు. ఈ విషయమై ఇప్పటికే మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, ఎర్రబెల్లి దయాకర్‌రావు, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయిన పల్లి వినోద్ కుమార్, ప్రభుత్వ చీఫ్ విప్ డి వినయ్ భాస్కర్, జిల్లా కలెక్టర్‌కు పలుమార్లు వినతి పత్రాలు ఇచ్చామని వారి సానుకూలతకు సమావేశం కతజ్ఞతలు తెలిపింది. ఇటీవల జరిగిన జర్నలిస్ట్ సంఘాల సమావేశాల్లో గతంలో కేటాయించిన స్థలాలు కొద్దిరోజుల్లోనే సొసైటీలకు ఇప్పించేలా కషి చేస్తానని ప్రభుత్వ చీఫ్ విప్ వినయ్‌భాస్కర్ హామీ ఇవ్వడంపై సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం సమస్య పరిష్కారంకు భవిష్యత్ కార్యాచరణ రూపొందించారు. అలాగే సొసైటీల్లో సభ్యులుగా లేని జర్నలిస్టులందరికి కూడా ఇళ్ల స్థలాలు ఇప్పించేలా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి కృషి చేయాలని సమావేశం తీర్మానించింది.

ఘనంగా చొక్కారావు వర్ధంతి వేడుకలు



నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండలం కాళేశ్వరం గ్రామంలోని కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం ఆలయ ప్రాంగణం లో ఆదివారం చొక్కరావు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. భూపాలపల్లి జెడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీ హర్షిని రాకేష్ హ్యాజరై చొక్కా రావు విగ్రహానిక పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాళేశ్వరం అభివృద్ధికి చొక్కరావు కృషి చేశారని అన్నారు. పుట్ట మధుకర్ సహకా రంతో నిధులు తెచ్చి ఈ ప్రాంత అభివృద్ధికి పాటుపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్ కాళేశ్వరం దేవస్థానం చైర్మన్ లింగంపల్లి శ్రీనివాసరావు, కాళేశ్వరం ఎంపీటీసీ రేవెల్లి మమత నాగరాజు, సర్పంచ్ వసంత మోహన్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ నియోజకవర్గం మహిళ అధ్యక్షురాలు కేదారి గీత, ఆలయ ఈఓ మహేష్, డైరెక్టర్లు కుంభం పద్మ, కలికోట దేవేందర్, అడప సమ్మయ్య, కామిడీ రాంరెడ్డి, రాజయ్య, దేవుడా శ్యాంసుందర్, ప్రశాంత్ రెడ్డి, రాజయ్య, మండల సోషల్ మీడియా మండల ఇంఛార్జి దబ్బెట రవీందర్,పలుగుల సర్పంచి మానెమ్ లస్మయ్య మరియు గ్రామ శాఖ అధ్యక్షులు బర్ల కుమార్, ఉపాధ్యక్షులు మచ్చ రాజయ్య. మరియు సీనియర్ నాయకులు పూతల శ్యామ్ అదేవిధంగా వార్డ్ మెంబర్స్ మచ్చ రాజేష్, నిట్టూరి శంకరయ్య. నిట్టూరి రాజబాబు, మంద బానేష్. మరియు సోషల్ మీడియా ఇన్చార్జ్ నిట్టూరి సంతోష్ మహాదేవపూర్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు నిట్టూరి రమేష్ పాల్గొన్నారు



ఐకేపీ కేంద్రాలను పట్టించుకోని పాలకులు

చంద్రయ్య కుటుంబానికి రూ.20లక్షలు ఇవ్వాలి

నవతెలంగాణ - నడికూడ

ఐకెపి కొనుగోలు కేంద్రాల నిర్లక్ష్యంతో నడికూడ మండలంలోని కంటాత్మకుర్ గ్రామానికి చెందిన చంద్రయ్య అనే రైతు శనివారం రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన వషయం విధితమే. కంటత్మకుర్ గ్రామంలోని రైతులు ఆదివారం ఐకెపి కేంద్రాల వద్ద రోడ్డుపై ధర్నా నిర్వహించి రైతుకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, అధికారులు ఐకెపి కేంద్రలను తనిఖీ చేయడం లేదని, కేంద్రాల వద్ద ఏం జరుగుతుందో కూడా పరిశీలించకపోవడంతో ఐకెపి కొనుగోలు నిర్వాహకులు తమ ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత ట్రాన్స్ఫర్ట్ కొనుగోలు కేంద్రాలు చేయాల్సి ఉండగా దానిని రైతులకి అప్పగించడంతో రైతు తన ధాన్యాన్ని తన సొంత ఖర్చులతో రైస్ మిల్లు వద్దకు తీసుకు వెళ్తున్నారన్నారు. రైస్ మిల్ యజమాన్యం రెండు రోజుల తర్వాత దిగుమతి చేస్తామని అనడంతో దిగులుతో వస్తున్న రైతుకు రోడ్డు ప్రమాదం జరిగి మృతి చెందాడని అన్నారు. ఇందుకు కారణమైన ప్రభుత్వం ఐకెపి కేంద్రాలు కలిసి రైతుకు రూ.20 లక్షల తక్షణ సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో గ్రామానికి చెందిన రైతులు పాల్గొన్నారు.

రైతులు అధైర్య పడొద్దు : డీఆర్డీఓ పీడీ పురుషోత్తం

నవతెలంగాణ-గణపురం

రైతులు అధైర్య పడవద్దని కొనుగోలు కేంద్రాల వద్ద ఎప్పటికప్పుడు లారీలను పంపిస్తామని డిఆర్‌డిఓ పిడి పురుషోత్తం అన్నారు. ఆదివారం మండలంలోని చెల్పూర్. బసవరాజుపల్లి. ధర్మ రావు పేట. గ్రామాలలోని నాలుగు ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. అనంతరం రైతులతో వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం నిల్వలు ఉంటున్నాయని లారీలు రాక ఇబ్బంది పడుతున్నట్లు రైతులు చెప్పడంతో స్పందించిన పిడి వెంటనే ఫోన్ ద్వారా కొనుగోలు కేంద్రాల వద్దకు లారీలు రప్పించారు. ఇప్పటినుండి కొనుగోలు కేంద్రాల వద్దకు సకాలంలో లారీలు వస్తాయని పేర్కొన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది ఉన్నా తమ దష్టికి తీసుకురావాలన్నారు. రైతులు పండించిన వరి ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. రైతులు తేమ శాతం లేకుండా ధాన్యాన్ని తీసుకురావాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద నిర్వాహకులు ఏమైనా ధాన్యం కటింగ్ లు చేస్తే సహించేది లేదన్నారు. ఎలాంటి కటింగ్ లేకుండా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తీసుకోవాలన్నారు.

పశుసంవర్ధక శాఖలో శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలి

టీఎస్ ఎల్డీఏ చైర్మన్ రాజేశ్వరరావుకు వినతి



నవతెలంగాణ - ములుగు

గోపాలమిత్రలను పశు సంవర్ధకశాఖలో శాశ్వత ప్రతిపాధికన విలీనం చేస్తూ కనీస వేతనం ఇప్పించాలని గోపాలమిత్రల యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మారబోయిన రవీందర్ విజ్ఞప్తి చేశారు. ఆదివారం కరీంనగర్ లో తెలంగాణ రాష్ట్ర పషుగణాభివద్ధి సంస్థ రాష్ట్ర చైర్మన్ చలమడ రాజేశ్వరరావును కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గోపాలమిత్రుల సమస్యల పరిష్కారం కోసం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు మారబోయిన రవిందర్ మాట్లాడుతూ గోపాల మిత్రల సమస్యల పరిష్కారం కొరకు అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. 23 సంవత్సరాలుగా రాష్ట్రంలోని పశుగనాభివృద్ధి సంస్థ ద్వారా గ్రామాలలో ఉంటూ పశు పోషకులు పాడి పశువులకు రైతుల ఇంటి ముందరే కృత్రిమ గర్భాదారణ సేవలిందిస్తూ మేలు జాతి దూడల అభివృద్ధి చేస్తూ పాల ఉత్పత్తి పెంపకంలో రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టె గొర్రెల, మేకల, గేదెల పంపిణి పథకాలను రైతులకు విస్తత ప్రచారం చేస్తున్నామన్నారు. పశువులకు అన్ని రకాల అనారోగ్య సమస్యలు తీర్చడంలో సేవలందిస్తున్న గోపాల మిత్రలైన తమకు గౌరవ వేతనాన్ని రూ.3,500 నుండి రూ.8,500 వరకు పెంచి, 30 శాతం పిఆర్సి కూడా ప్రకటించినందుకు సంతోషం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తమను పశుసంవర్ధక శాఖలో శాశ్వత ఉద్యోగులుగా గుర్తించే విధంగా చూడాలని వేడుకున్నారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ గోపాల మిత్రల సమస్యలను పరిష్కరించడంలో తన వంతు ప్రయత్నం చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల గోపాలమిత్రులు లక్ష్మినారాయణ, మధు, చారి,సాంబశివ రావు, నర్సింహ,సుమన్,సత్య నారాయణ,మహేష్, తిరుమల రాజేశం, తిరుపతి, రాంరెడ్డి, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడిగా కోగిల మహేష్

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా బీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడిగా కోగిల మహేష్ ,ప్రధాన కార్యదర్శిగా బాద్షా నాగ రమేష్ లను నియమించినట్లు జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు,నియోజక వర్గ ఇంచార్జి కుసుమ జగదీశ్వర్ ఆదివారం నియమక ఉత్తర్వులు విడుదల చేశారు.జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం పటిష్టమైన కషి చేయాలని వారికి సూచించారు.

బీఆర్ఎస్ జిల్లా ప్రధానకార్యదర్శిగా బాడిశ నాగ రమేష్

నవతెలంగాణ-మంగపేట

బీఆర్ఎస్ జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శిగా మండలంలోని రాజుపేటకు చెందిన బాడిశ నాగ రమేష్ ను అధికారికంగా ప్రకటిస్తూ పార్టీ జిల్లా అధ్యక్షుడు, నియోజకవర్గ ఇంచార్జ్, జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. నాగ రమేష్ రెండు సంవత్సరాలుగా శ్రీరామక్రిష్ణా సేవ ట్రస్టు పేరుతో జిల్లా వ్యాప్తంగా సామాజి, సంక్షేమ, ఆర్థిక సేవలను అందిస్తున్న విషయం జిల్లా ప్రజలకు తెలిసిందే ఈ క్రమంలో బీఆర్ఎస్ లో సైతం ఎలాంటి పదవులు ఆశించకుండా చురుకుగా పాల్గొంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ జిల్లా నాయకత్వం రమేష్‌కు యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి పదవిని కట్టబెట్టడంతో మండల ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

లోక్ అదాలత్‌నుబ సద్వినియోగం చేసుకోవాలి

భూపాలపల్లి సిఐ రామ్ నరసింహారెడ్డి



నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలు లోక్ అదాలకు సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి సిఐ రామ్ నరసింహారెడ్డి సూచించారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ. జూన్ 10వ న భూపాలపల్లి కోర్టులో "నేషనల్ లోక్ అదాలత్" నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎవరైనా ఏమైనా కేసులు ఉన్నట్లైతే వాటిని రాజి చేసుకునేందుకు జూన్ 01 నుండి జూన్ 10 వరకు రెండు పార్టీలు కోర్టుకు హాజరైనట్లయితే ఆ కేసును పూర్తిగా కొట్టివేయడం జరుగుతుందన్నారు. వీటిలో ప్రధానంగా యాక్సిడెంట్, కొట్టుకున్న, చీటింగ్, చిట్ ఫండ్, భూతగాదాలు, వివాహానికి సంబంధించినది, చిన్న చిన్న దొంగ తనాలు, మొదలైన కేసులు ఈ లోక అదాలత్ రాజీ చేసుకునేందుకు అవకాశం ఉందన్నారు. దీనికోసం ఫిర్యాదు దారుడు మరియు నేరస్తుడు ఇద్దరు తమ యొక్క ఆధార్ కార్డు తీసుకుని భూపాలపల్లి కోర్టు కు రావాల్సి ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చూసుకోవాలని సీఐ సూచించారు.

పూర్తి వివరాలకు..

భూపాలపల్లి పోలీసులు సీ.ఐ.భూపాలపల్లి 8712658110, ఎస్సై రామకష్ణ. 8712658120, ఎస్సై ప్రశాంత్ 9398399542, ఎస్సై స్వప్న కుమారి 8096215187, కోర్టు కానిస్టేబుల్ సురేష్ 8106191801 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

ఎన్టీ రామారావుకు భారతరత్న ఇవ్వాలి : టీడీపీ



నవతెలంగాణ-గోవిందరావుపేట

దివంగత ముఖ్యమంత్రి ఎన్ టి రామారావు కు ప్రభుత్వం భారతరత్న బిరుదు ఇచ్చి గౌరవించాలని రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి యానాల అనంతరెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల సందర్భంగా టిడిపి మండల అధ్యక్షుడు జంపాల సత్యనారాయణ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ నిలువెత్తు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అనంతరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయాల్లో దేశ రాజకీయాల్లో చైతన్యవంతమైన మార్పులు తీసుకువచ్చిన ఘనత ఎన్టీ రామారావుకి దక్కుతుందన్నారు. రెండు రూపాయలకు కిలో బియ్యం, గృహ నిర్మాణం, వంటి ఎన్నో సామాజిక కార్యక్రమాలను సంక్షేమ పథకాలను నిర్వహించిన ఘనత ఎన్టీ రామారావుదే అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ జెడ్పిటిసి సూరవరం వెంకటరామయ్య ఎస్ రవీంద్ర చారి, జిల్లా నాయకులు దేవానాయక్, కష్ణ ప్రసాద్, లక్ష్మీ నారాయణ, శ్రీనివాస్, వేణు తదితరులు పాల్గొన్నారు.

పురుషోత్తంరెడ్డికి రేవంత్ రెడ్డి, జంగా ఘన నివాళి



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయప్రతినిధి

కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ మెంబర్ వేం నరేందర్‌రెడ్డి సోదరుడు వేం పురుషోత్తంరెడ్డి శనివారం జరిగిన యాక్సిడెంట్‌లో మరణించగా ఆదివారం టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి, మాజీ డిసిసిబి చైర్మన్ జంగా రాఘవరెడ్డి హనుమకొండ లోని వేం నరేందర్ రెడ్డి స్వగహానికి వెళ్లి వేం పురుషోత్తం రెడ్డి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి మనోధైర్యాన్ని అందించారు. వారి వెంట కాంగ్రెస్ సీనియర్ నేతలు కార్యకర్తలు ఉన్నారు.

నేడు మానుకోటలో తెలంగాణ అమరవీరుల స్థూపం ఆవిష్కరణ



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో తెలంగాణ జేఏసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ అమరవీరుల స్థూపం నేడు సోమవారం ఉదయం 10 గంటలకు ఆవిష్కరించనున్నట్లు పూర్వపు జేఏసీ కన్వీనర్ డోలి సత్యనారాయణ ఒక ప్రకటన తెలిపారు. ఆవిష్కరణ కార్యక్రమం ప్రొఫెసర్ కోదండరాం చేతుల మీదుగా జరగనుంది. ముఖ్య గౌరవ అతిథులుగా గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌చ ఎంపీలు మాలోత్ కవిత, వద్దిరాజు రవిచంద్ర ఎమ్మెల్యేలు డిఎస్ రెడ్యానాయక్, బానోత్ శంకర్‌నాయక్, ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీందర్రావు, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు అద్దంకి దయాకర్, రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ పిట్టల రవీందర్, బుద్ధవనం ప్రాజెక్టు డైరెక్టర్ మల్లేపల్లి లక్ష్మయ్య, విద్యావంతుల వేదిక నాయకులు గురజాల రవీందర్, విద్యుత్ జేఏసీ చైర్మన్ రఘు, ఉన్నత విద్యా మండలి మాజీ చైర్మన్ తుమ్మ పాపిరెడ్డి, ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణచ న్యూ డెమోక్రసీ నాయకులు గోవర్ధన్ సూర్యం చంద్రన్న,అడ్వకేట్ అంబర్ శ్రీనివాస్, టీజేఎస్ నాయకులు ధర్మార్జును, బైరి రమేష్ హాజరుకానున్నట్లు సత్యనారాయణ తెలిపారు. అలాగే వివిధ రాజకీయ పార్టీల నాయకులు విద్యార్థి రైతు ఉద్యమం ఉద్యోగ ఉపాధ్యాయ న్యాయవాద, వైద్య, జర్నలిస్ట్ సంఘాల నాయకులు హాజరుకావాలని కోరారు.

నేటి నుండి శ్రీసంతోషిమాత ఆలయంలో యంత్ర ప్రతిష్ట కార్యక్రమాలు

శ్రీసుబ్రమణ్యేశ్వరస్వామి, భయాంజనేయస్వామి ఆలయాల ప్రారంభం



నవతెలంగాణ-మంగపేట

సోమవారం నుండి మండలంలోని నర్సాపురం బోరు గ్రామ శివారులో నూతనంగా నిర్మించిన శ్రీసంతోషిమాత ఆలయంలో యంత్ర ప్రతిష్టతో పాటు ఉప ఆలయాలైన శ్రీ సుబ్రమణ్యేశ్వరస్వామి, శ్రీఅభయాంజనేయస్వామి ఆలయాల్లో విగ్రహ ప్రతిష్టా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ తెలిపాంది. ఆదివారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. 29 నుండి 31 వరకు ఆలయంలో యంత్ర ప్రతిష్టా శ్రీసంతోషిమాత విగ్రహ ప్రతిష్టా, శ్రీసుబ్రమణ్యేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్టా, శ్రీఅభయాంజనేస్వామి విగ్రహ ప్రారంభ కార్యక్రమాలను నిరంతరంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమాలను ఆంధ్రప్రదేశ్ కు సామర్లకోటకు చెందిన చీమల కొండ లక్ష్మీనారాయణశర్మ ఆధ్వర్యంలో యంత్ర, విగ్రహ ప్రతిష్టా ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. 31న వేలాది మందికి మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆలయాల ప్రారంబానికి దాతలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, మండల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

ఆశీర్వాద్ పైపులనే వాడాలి

వరంగల్, కరీంనగర్ ఉమ్మడి జిల్లాల మార్కెటింగ్ సేల్స్ ఆఫీసర్ సురేందర్




నవతెలంగాణ- ములుగు

రైతులు నాణ్యతతో కలిగి ఉన్న నమ్మకమైన ఆశీర్వాదం పైపులను మాత్రమే వాడేలా బోర్ మెకానిక్స్ అవగాహన కల్పించాలని ఆశీర్వాద్ వరంగల్, కరీంనగర్ ఉమ్మడి జిల్లాల మార్కెటింగ్ సేల్స్ ఆఫీసర్ సురేందర్ తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలో తిరుమల ఎలక్ట్రికల్ అండ్ ఇంజనీరింగ్, వైండింగ్ వర్క్స్ యజమాని, ఆశీర్వాద్ పైప్స్ డీలర్ సుంకరి రవీందర్ ఆధ్వర్యంలో ఆశీర్వాద్ పైప్స్ ప్రైవేట్ లిమిటెడ్ సౌజన్యంతో బోర్ మెకానిక్‌లకు మెగా అవగాహన సద స్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ ఆశీర్వాద్ కంపెనీ పైపులు నాణ్యతలో నంబర్ వన్‌గా ఉంటుందని అన్నారు. ప్రస్తుత మార్కెట్లో ఆశీర్వాద్ పైపులు అత్యధికంగా అమ్ముడుపోతున్నాయని, పైపులపై రైతుల్లో నమ్మకం కలిగిందని అన్నారు. సుమారు వందమంది బోరు మెకానికులు పాల్గొన్నారు.

నేడు 48 అడుగుల శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ఆవిష్కరణ



నవతెలంగాణ- ములుగు

నేడు (సోమవారం) మహమ్మద్ గౌస్‌పల్లిలో 48 అడుగుల శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ఆవిష్కరణ చేపడుతున్నట్లు సహ్యాద్రి స్టోన్ క్రషర్ నిర్వాహకులు ఆదివారం తెలిపారు. ఈ కార్యక్రమములో ప్రజలంతా ఇదే మా ఆహ్వానంగా భావించి తప్పకుండా పాల్గొని శ్రీ ఆంజనేయ స్వామి ఆశీస్సులు పొందాలని వారు కోరారు.

నవతెలంగాణ

హనుమకొండ, భూపాలపల్లి, ములుగు

సోమవారం 29 మే 2023

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలల 1987-88 10వ తరగతి బ్యాచ్ విద్యార్థులు వివిధ రంగాలలో స్థిరపడి ఆదివారం ఒకే చోట కలుసుకొని అపూర్వ సమ్మేళనం నిర్వహించారు. నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని ఆత్మీయతను చాటుకున్నారు. లక్ష్మీపురం గ్రామానికి చెందిన చందుపట్ల రఘోత్తంరెడ్డి తన తండ్రి మహేందర్ రెడ్డి జ్ఞాపకార్థం పాఠశాల అభివృద్ధి కోసం రూ.5 లక్షలు అందించనున్నట్లు తెలిపారు. నాడు చదువు చెప్పిన గురువులను ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు తిరుపతా చార్యులు, సంపెల్లి మోహన్ రావు, వెంకటరాం నర్సయ్య, వెంకట మల్లు,సాంబయ్య నాగరాజు, స్థానిక సర్పంచ్ ధర్మారావు, హెచ్ ఎం రమేష్ విద్యార్థులు అంకమనేని బాపురావు, గడ్డం రవి, పడిదల స్వామిరావు, బొల్లేని రాజ్ కుమార్,సదాశివుడు,వెంకటేశ్వర రావు,శ్రీనివాస్,80మంది విద్యార్థులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



నవతెలంగాణ - శాయంపేట

మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో 1994-95 పదవ తరగతి విద్యార్థులు ఆదివారం ఒకే వేదికగా కలుసుకొని పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. చదువుకున్న రోజులలో చిన్ననాటి తీపి కబుర్లను, మధురస్మృతులను గుర్తు చేసుకుంటూ చిన్నపిల్లల్లా కలిసిపోయారు. తమకు విద్యాబుద్ధులు బోధించిన గురువులు పున్నం యాదవరెడ్డి, కాచం రాజవీరు, సత్యనారాయణరావులను శాలువా, మెమొంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గొట్టిముక్కుల రజనీకాంత్, ఉప్పు రాజు, బాసాని శ్రీహరి, కుతాటి రమేష్, మారపల్లి మోహన్ బాబు, మహేందర్రెడ్డి, రజనీకాంత్, గణేష్, ఆదిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బీరెల్లి సురేష్‌కు గౌరవ డాక్టరేట్

ఆప్తోమెట్రిస్ట్ గా చేసిన సేవలకు గుర్తింపు



నవతెలంగాణ-వెంకటాపూర్

మండలంలోని లక్ష్మీదేవి పేట గ్రామానికి చెందిన బీరెల్లి సురేష్ ఆప్తోమెట్రిస్ట్ (కంటి చూపు పరిశోధించు నిపుణుడు)గా సేవలందించినందుకు గాను ఆదివారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో సమరిటాన్ థియోలాజికల్ సెమినరీ ఇంటర్నేషనల్ చారిటబుల్ సంస్థ ఫౌండర్ హెచ్ఆర్ ఇ ఆర్చి బిషప్ చేతుల మీదుగా గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. 2008 నుంచి 2016 సంవత్సరాల మధ్య కాలంలో సేవా రంగంలో విశేషంగా పనిచేసిన వారిని గుర్తించిన చారిటబుల్ సంస్థ సురేష్ కు డాక్టరేట్ అందించింది. మనం ఫౌండేషన్ ఫౌండర్, చైర్మన్ చక్రవర్తి, హేల్ టాటామని చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ ,చైర్ పర్సన్ కేఎల్ జ్యోతి చేతుల మీదుగా పలు ఉత్తమ అవార్డులు అందుకున్నారు. అప్తో మెట్రిస్ట్ గా మనం ఫౌండేషన్, క్రైస్తవ మిషనరీలు స్వచ్ఛందంగా ప్రజలకు నిర్వహించిన కంటి వైద్య శిబిరాలలో సేవలందించడంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగంగా వేల మందికి కంటి చూపునకు సంబంధించిన పరీక్షలు నిర్వహించిన సురేష్ సేవలను గుర్తించి నేషనల్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు ,ఇంటర్నేషనల్ గ్లోరీ అవార్డు, నెల్సన్ మండేలా పీస్ అవార్డులకు ఎంపిక చేశారు. ఆదివారం హైదరాబాదులోని రవీంద్ర భారతి ,త్యాగరాయ గానసభలలో జరిగిన కార్యక్రమాల్లో ఈ అవార్డులను అందుకున్నారు. గ్రామీణ ప్రాంతంలో దళిత కుటుంబంలో పుట్టి పెరిగిన సురేష్ ఆప్తో మెట్రిస్ట్ గా సేవలందిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించడం పట్ల గ్రామస్తులు హర్షం వెలిబుచ్చారు.

గ్రామీణ వైద్యుల జిల్లా కమిటీలో మండలానికి పదవులు



నవతెలంగాణ-మల్హర్‌రావు

తెలంగాణ ఆర్ఎంపీ,పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కత్తి సంపత్ అధ్యక్షతన ఆదివారం జిల్లా కేంద్రంలోని కొమురయ్య భవనంలో ప్రథమ ఈసి మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో మండలానికి పలు కీలక పదవులు జిల్లా కమిటీ లో నియమించినట్లు కత్తి సంపత్ తెలిపారు. భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షుడుగా రెండోవసారి మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామానికి చెందిన చింతల కుమార్ యాదవ్, జిల్లా సంయుక్త కార్యదర్శి గా ముడితనపెల్లి ప్రభాకర్, జిల్లా ఈసి మెంబర్ గా లింగన్న పేట శ్రీనాథ్ ను నియామకం చేసినట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షుడు లక్ష్మీ నారాయణ, మాజీ ప్రధాన కార్యదర్శి దొడ్ల అశోక్, మండల అధ్యక్షులు కుక్కడపు అశోక్, సీనియర్ వైద్యులు దేవి భూమయ్య, సత్యనారాయణ, సాంబయ్య, చారి పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని కొత్తపేట, తిమ్మంపేట, రమణక్కపేట, దోమెడ గ్రామాలకు చెందిన నిరుపేదలకు ములుగు ఎమ్మెల్యే సీతక్క చొరవతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ ఎస్టి సెల్ జిల్లా అధ్యక్షుడు గుమ్మడి సోమయ్య ఆదివారం అందజేశారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు మైల జయరాం రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమానికి సోమయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. లబ్ధిదారులు చదలవాడ అఖిల్ కుమార్ కు 52 వేల 5 వందలు, చాదలవాడ వెంకటనరసమ్మకు 17 వేలు, కస్ప పాపయ్యకు 11 వేల 5 వందలు, మహమ్మద్ అఫ్జార్ కు 24 వేలు, రామక్క కు 10 వేల 5 వందల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ పూజారి సురేందర్ బాబు, కారుపోతుల నర్సయ్య గౌడ్, పెద్ది నర్సింహారావు, చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, నర్రా కిషోర్, చాద మల్లయ్య, ముత్తినేని ఆదినారాయణ, అయ్యోరి యానయ్య, తూడి భగవాన్ రెడ్డి, కొమరం బాలయ్య, కస్ప ముకుందం, గోమాసు లక్ష్మీనారాయణ, సప్పిడి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అనేక పోరాటాలు చేసిన మహెూన్నత వ్యక్తి మారోజు వీరన్న

సిపియుఎస్ఐ కేంద్ర కమిటీ కార్యదర్శి కోదండ

నవతెలంగాణ- ములుగు

దేశ ప్రజల విముక్తి కోసం ఎన్నో పోరాటాలు చేసిన మహెూన్నత వ్యక్తి మారోజు వీరన్న అని సిపియుఎస్ఐ కేంద్ర కమిటీ కార్యదర్శి పగడాల కోదండ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో సిపియుఎస్ఐ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం పద్మశాలి భవనంలో పార్టీ దళిత బహుజన శ్రామిక విముక్తి ములుగు, భూపాలపల్లి జిల్లా కార్యదర్శి వావిలాల లక్ష్మణ్ అధ్యక్షతన సిపియుఎస్ఐ వ్యవస్థాపక అధ్యక్షులు మారోజు వీరన్న 24వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా ములుగు పట్టణంలోని జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించి సిపియుఎస్ఐ స్తూపం వద్ద నివాళులర్పించారు. ముఖ్యఅతిథిగా కోదండ, విశిష్టాధితులుగా సిపియుఎస్ఐ దళిత బహుజన శ్రామిక విముక్తి రాష్ట్ర కార్యదర్శి దైద వెంకన్న, జిల్లా సాధన సమితి వ్యవస్థ అధ్యక్షులు ముంజల బిక్షపతి గౌడ్ హాజరై మాట్లాడారు. ఇండియా కమ్యూనిస్టు విప్లవోద్యమ చరిత్రలోనే తొలిసారిగా కులవర్గ పోరాటాన్ని ఎజెండా చేసిన చరిత్ర మారోజు వీరన్న కు ఉన్నదని అన్నారు. పిడిఎస్యు, ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నుండి ఎదిగిన నాయకుడు వీరన్న అన్నారు. ములుగు జిల్లా సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ములుగు జిల్లా జేఏసీ చైర్మన్ మాట్లాడుతూ మారోజు వీరన్న మారోజు వీరన్న అడుగుజాడల్లోనే నేను ఈ స్థాయిలో ఉన్నానన్నారు. అతని ఉద్యమ స్ఫూర్తి ఆదర్శం అన్నారు. అనంతరం మాజీ పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు తీగల జీవన్ గౌడ్ మాట్లాడుతూ మారోజు వీరన్న తెలంగాణ ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించినారని, తెలంగాణ మహాసభ స్థాపించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం తెలంగాణ మహాసభ ఆధ్వర్యంలో ఎన్నో ఉద్యమాలు నిర్వహించినారని అన్నారు. తెలంగాణ మహాసభ రాష్ట్ర నాయకులు సాయిని నరేందర్ మాట్లాడుతూ మారోజు వీరన్న కులవర్గ పోరాటాలు స్థాపించిన మహెూన్నతమైన వ్యక్తి అని అన్నారు. సిపియుఎస్ఐ మాజీ రాష్ట్ర నాయకులు గట్ల రాజయ్య దళిత బహుజన రైతుల సంఘం కార్యదర్శి దామర మొగిలి, చాకిరీబు దెబ్బ చాకలి హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు పావురాల బిక్షపతి, మాట్రాజు వెంకన్న, దళిత బహుజన రాష్ట్ర కార్యదర్శి జంగిలి రఘు, భూపాలపల్లి జిల్లా కార్యదర్శి దారకొండ శంకర్, వరంగల్ జిల్లా కార్యదర్శి గడ్డం శరత్, కళాకారుడు పాలు సి రమేష్, మిద్దె రాములు, మాచర్ల శ్రీనివాస్, దండు గణేష్, ఆడజన సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు కామ్రేడ్ వినోద, తదితరులు పాల్గొన్నారు.

హనుమకొండ జిల్లా కబడ్డీ కేప్టెన్‌గా వేలేరు వాసి సద్దాం హుస్సేన్



నవతెలంగాణ-వేలేరు

సిఎం కప్ హనుమకొండ జిల్లా కబడ్డీ కేప్టెన్‌గా వేలేరు వాసి సద్దాం హుస్సేన్‌ను నియమించినట్లు ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు, గ్రంధాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వివరాలు తెలుపుతూ రాష్ట్రస్థాయిలో ఈ రోజు 28నుండి 31వరకు నిర్వహించబోయే సీఎం కప్ క్రీడోత్సవాలకు హనుమకొండ జిల్లా నుండి కబడ్డీ క్రీడాకారులను హైదరాబాద్ లోని సరూర్ నగర్ స్టేడియంకి పంపించడం జరిగిందన్నారు . వైస్ కెప్టెన్ అశోక్ క్రీడాకారులు తిరుపతి, అజయ్,శ్రావణ్, రేవంత్,అరవింద్,అఖిల్ ఉదయ్,విక్రమ్, కోచ్‌గా శంకర్‌ను నియమించారు. ఈ క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో మంచి ప్రతిభను కనపరిచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని వారికి సూచించారు.

స్నేహితుని కుటుంబానికి రూ.48000 ఆర్థిక సహాయం



నవతెలంగాణ-గోవిందరావుపేట

తమతో చదువుకున్న చిన్ననాటి మిత్రుడు చనిపోవడంతో తోటి మిత్రులు చనిపోయిన మిత్రుని కుటుంబానికి 48 వేల రూపాయల ఆర్థిక ఆర్థిక సహాయం అందించారు. ఆదివారం మండలంలోని కొత్త నాగారం గ్రామానికి చెందిన సదాశివ చారి అనే వ్యక్తి అనారోగ్యంతో మతిచెందగా అతని క్లాస్మేట్ లు పెద్దకర్మ భోజన ఖర్చులకు రూ.7000 బాధిత కుటుంబానికి రూ.48 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా 1992 సదాశివ చారి పదవ తరగతి తోటి విద్యార్థులు మాట్లాడుతూ చారి మృతి బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమలో చారి స్నేహితులు సూది రెడ్డి లక్ష్మారెడ్డి, పూజారి సాంబశివరావు, సమ్మిరెడ్డి లింగా రెడ్డి, మల్లి కార్జున్ రావు, బాలబోయిన సమ్మయ్య, అజయ్, కిషన్, రేసు సారయ్య, నర్సింహ రావు, సోమయ్య, సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్‌కు ఘన నివాళి



నవతెలంగాణ-గణపురం

విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు, తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, స్వర్గీయ, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు శత జయంతి పురస్కరించుకుని తెలుగుదేశం జయశంకర్ జిల్లా నాయకులు రాజ్ పురిహిత్ గణేష్ ఘనంగా నివాళులర్పించారు. ఆదివారం మండల కేంద్రంలో ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూల మాలలు వేసి నివాళులర్పించారు. తెలుగు చలన చిత్ర పరిశ్రమలో ఉన్నత శిఖరానికి ఎదిగి తమ నటనలో తనదైన గుర్తింపు సాధించుకున్నాడన్నారు, ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా పని చేసిన ఎన్టీఆర్ అన్ని రంగాల్లో తనదైన ముద్ర వేశారని కొనియాడారు. తెలుగువారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పి, 9 నెలల వ్యవధిలోనే నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాడన్నారు. తెలుగు వారికి ఎన్టీఆర్ చేసిన సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోతాయని అన్నారు.



ఘనంగా ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు

నవతెలంగాణ-సుబేదారి

మహానాడు లో ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారని టిడిపి తెలంగాణ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ అర్షణపల్లి విద్యాసాగర్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహానాడు లో ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు భాగముగా 28, 29 రాజమండ్రిలో నిర్వహించిన మహానాడులో పాల్గొని నేడు ఎన్టీఆర్ జయంతి సందర్భంగా రాజమండ్రిలో,కోటిపల్లి కాంప్లెక్స్ దగ్గర ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగినదన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి స్టేట్ వయసు ప్రెసిడెంట్ బండి పుల్లయ్య స్టేట్ సెక్రటరీ ఇమామ్, స్టేట్ లీడర్ చెన్నోజు రఘు బాబు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి కీర్తిరెడ్డి

నవతెలంగాణ - శాయంపేట

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను బిజెపి పార్టీ కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ చందుపట్ల కీర్తిరెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని తహరాపూర్ గ్రామంలో ఆదివారం బిజెపి మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం ఉపాధ్యక్షులు మోత్కూరు సత్యనారాయణ అధ్యక్షతన జరుగగా, ముఖ్యఅతిథిగా ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలను తెలంగాణ రాష్ట్ర సీఎం కేసీఆర్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. నరేంద్ర మోడీ పరిపాలన 9 ఏండ్లు విజయవంతంగా పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకొని ఈ నెల 30 నుండి వచ్చే నెల 30 వరకు వివిధ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. రానున్న ఎన్నికల్లో డబల్ ఇంజన్ సర్కార్ ఏర్పాటు చేసే విధంగా ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. బూత్ కమిటీలను త్వరతగతిన పూర్తి చేసి పార్టీ బలోపేతం చేయాలన్నారు. రాష్ట్ర నాయకులు నాగపూరి రాజమౌళి గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు రాయరాకుల మొగిలి, బీజేవైఎం జిల్లా మాజీ అధ్యక్షులు తాటికొండ రవికిరణ్, మండల ప్రధాన కార్యదర్శి రామకష్ణ, నాయకులు వెంకటయ్య, రమణారెడ్డి, దేవరాజ్, రాఘవేంద్ర శర్మ, శివ, శ్రీను, సురేష్, సంజీవరావు, సుమన్, విద్యాసాగర్, రాకేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రైతుల శ్రమను దోచుకుంటున్న దొంగలు..

బిజెపి రాష్ట్ర నాయకులు విజయచందర్ రెడ్డి

నవతెలంగాణ-ఆత్మకూర్

రైతాంగం ఆరుగాలం ఎండనక వానకా శ్రమించి పండించిన పంటలను ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో కొనుగోలు కేంద్రంలో ఉన్న పంటలను దొంగలు దోపిడీ చేస్తున్నారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెసర విజయచందర్ రెడ్డి ఆరోపించారు. ఆదివారం ఆత్మకూరు మండలం పెద్దాపూర్ గ్రామంలో సొసైటీ పరిధిలో జరుగుతున్న కొనుగోలు కేంద్రాన్ని మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం మండల కమిటీతో కలిసి సందర్శించి రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విజయచందర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు ఎంతో శ్రమకోర్చి పండించిన పంటలను మొత్తం కొనుగోలు చేయకుండా కేవలం 26 కింటన్లు మాత్రమే కొంటూ రైతులను ఇబ్బందుల గురి చేస్తున్నారన్నారు. గన్ని సంచులు,తార్ పాలిండ్లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్న ప్రభుత్వాన్ని రైతుల గుణపాఠం చెప్తారని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి దోపిడి,దాడులు,దౌర్జన్యాలు తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదని అన్నారు. ధరణి పేరుతో రైతులకు మేలు చేస్తామని మేలును మరిచి కీడు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ భూములను కబ్జాలు చేస్తూ అందిన కాడికి దోచుకొని దాచుకుంటున్నారని రాబోయే ఎన్నికలతో బిఆర్ఎస్ భూస్థాపితం అవుతుందన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాచం గురు ప్రసాద్, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెద్ది మహేందర్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్,గురజాల శ్రీరామ్ రెడ్డి,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు పుల్యాల రవీందర్ రెడ్డి,బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి, జిల్లా నాయకులు శ్రవణ్ కుమార్,ఓబీసీ జిల్లా కార్యదర్శి సముద్రాల రవి,, బీజేవైఎం ని, వర్గ, కో, కన్వీనర్ ఉగా సాయి కష్ణ, మండల ఉపాధ్యక్షులు గట్టు వేణు ఓ బి సిమండల అధ్యక్షులు వెల్దె సదానందం తదితరులు పాల్గొన్నారు.

మన్ కీ బాత్ ప్రోగ్రాం వీక్షించిన ప్రజలు

నవతెలంగాణ-గోవిందరావుపేట

భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ మన్ కీ బాత్ ప్రోగ్రాం లో భాగంగా ఆదివారం మండల కేంద్రంలో గ్రామ భారతీయ జనతా పార్టీ శక్తి కేంద్ర ఇన్చార్జి సామల శ్రీనివాస్ ఇంటి వద్ద పలువురు వీక్షించారు. గోవిందరావుపేట మండల అధ్యక్షులు మద్దినేని తేజరాజు మరియు మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు అంకిరెడ్డి రమాదేవి సమక్షంలో ప్రధాని నరేంద్ర మోది మన్ కీ బాత్ ప్రోగ్రాం వీక్షించడం జరిగింది. ఇందులో భాగంగా గోవిందరావుపేట గ్రామ పార్టీ కార్యకర్తలు అంతిరెడ్డి సత్యనారాయణరెడ్డి దావుల స్వప్న నగరపు జగదాంబ గుగ్గిళ్ళ సమ్మయ్య మల్లేశం మందాడి సంపత్ రెడ్డి పుష్ప గొల్లకట్టయ్య సరోజన ఎర్రమ్మ ఈశ్వరమ్మ నర్మదా నాగమణి మచ్చాపూర్ బూత్ కమిటీ అధ్యక్షులు కార్యదర్శులు నీరటి కుమార్ ఓదెల గణేష్ సామల శ్రీనివాస్ లు ప్రధానమంత్రి మన్ కీ బాత్ వీక్షించిన వారిలో ఉన్నారు.

డార్విన్ సిద్ధాంతం తొలగింపు మూఢత్వానికి పునాది : ఎంసిపిఐ(యు)

నవతెలంగాణ - శాయంపేట

ప్రపంచమంతా విజ్ఞానం వైపు శరవేగంగా పయనిస్తుంటే, మన దేశ స్వార్థ రాజకీయ నాయకులు మాత్రం ప్రపంచానికి మార్గదర్శకమైన డార్విన్ సిద్ధాంతాన్ని తొలగింపు చేయడం వారి మూఢత్వానికి పునాది అని ఎంసిపిఐ (యు) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, వర్గ సభ్యులు వల్లెపు ఉపేందర్ రెడ్డి విమర్శించారు. మండలంలోని ప్రగతి సింగారం గ్రామంలో ఎం సి పి ఐ (యు) హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మూడు రోజుల సామాజిక శిక్షణ తరగతుల కార్యక్రమాన్ని ఆదివారం ప్రారంభించగా, ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. హేతుబద్ధీకరణ పేరుతో పదవ తరగతి సీబీఎస్ఈ సిలబస్ నుండి ఎన్సీఈఆర్టీ తొలగించిందని, ఈ నిర్ణయం పై దేశవ్యాప్తంగా మేధావులు, శాస్త్రవేత్తలు 1800 మంది కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయడం జరిగిందన్నారు. ఈ విధానం తప్పని, డార్విన్ మానవ పరిణామ సిద్ధాంతం పాఠ్యపుస్తకాల్లో తిరిగి ముద్రించాలని కోరారు. డార్విన్ సిద్ధాంతం ప్రపంచంలో ఎన్నో కొత్త ఆవిష్కరణలకు మూల స్తంభం వంటిదని, కొందరు రాజకీయ అవసరాల కోసం సైన్సు్ను రాబోయే తరాలకు తెలియనివ్వకుండా పాఠ్యపుస్తకాలనుంచి తొలగించడం సిగ్గుచేటనీ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఒక ప్రణాళిక బద్ధంగా ప్రజలను విద్యార్థులను తప్పుదోవ పట్టించే పనిలో నిమగ్నమై ఉందని విమర్శించారు. అత్యాధునిక పైజ్ఞాన్యాన్ని అందించి నాగరికత వికాసాలను అభివద్ధి పరుస్తూ మూఢత్వాలను అనాగరిక సంస్కృతులకు చరమగీతం పాడి, జరిగిన వాస్తవిక చరిత్రలను కళ్ళముందు ఆవిష్కరించి రేపటి భవిష్యత్తుకు మార్గదర్శక విలువలను అందించడంలో ముందుండే దేశాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎస్ రెడ్డి హంసారెడ్డి, నీలా రవీందర్, కర్ర రాజిరెడ్డి, సావిత్రి, ఇంద్రారెడ్డి, బుచ్చయ్య, తిరుపతి, భద్రయ్య, మహేందర్రెడ్డి, రాజన్న, వెంకట్రెడ్డి, రమేష్, కిషన్, పాల్గొన్నారు.

అంధత్వ నివారణ లయన్స్ లక్ష్యం

పూర్వ ఇంటర్నేషనల్ డైరెక్టర్ సునీల్ కుమార్



నవతెలంగాణ - హసన్ పర్తి

హసన్ పర్తి మండలంలోని ఎర్రగట్టుగుట్ట కెఎల్ ఎన్ కన్వెన్షన్ లో నిర్వహించిన "సరిగమపదని" నేత్రజ్యోతి కార్యక్రమంనకు ముఖ్య అతిథి పూర్వ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఆర్ సునీల్ కుమార్ పాల్గొని మాట్లాడారు. అంధత్వ నివారణలో లయన్స్ భాగస్వాములమౌదాం అని అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న కంటి ఆసుపత్రులు నిర్వహించే లయన్స్‌ను అభినందిస్తు ప్రతి విజన్ సెంటర్, ఆసుపత్రి ద్వారా లక్షల శత్రచికిత్సలు నిర్వహించడం అభినందన నీయమని అన్నారు. తెలంగాణవ్యాప్తంగా ఏడు సిటి స్కాన్ సెంటర్‌లను పొందడం కొరకు ప్రయత్నాలు జరుగుతున్నాయని అందులో ఒకటి వరంగల్ ఉమ్మడి జిల్లాలో కూడా ఏర్పాటు జరుగుతుందని అన్నారు. లయన్స్ జిల్లా గవర్నర్ లయన్ కన్న పరశురాములు మాట్లాడుతూ... రాష్ట్ర పరిధిలో ఏడు లయన్స్ జిల్లాల నుండి ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొనడం సంతోషమన్నారు. ప్రస్తుత లయనిస్టిక్ సంవత్సరంలో "నేత్రం ప్రదానం" (విజన్) విభాగంలో అత్యున్నత సేవలందించిన వారిని గుర్తించి సన్మానం చేశారు. ఏకశిలా పబ్లిక్ స్కూల్ జనగామ, ఆలేర్ విద్యార్థులు సేకరించిన రూ. 469500 విరాళం హైదరాబాద్‌కు చెందిన వికలాంగుల సేవా సంస్థ ఇట్రొడ్‌కు వితరణ చేసారు. ఈ కార్యక్రమం రూపశిల్పి డా గట్టమనేని బాబు రావు ఈ సంవత్సరం భారత దేశం నుండి అంతర్జాతీయ డైరెక్టర్ ఏండార్పీ గా ఎంపిక అయినందుకు మొదటగా జిల్లా క్యాబినెట్, రీజియన్ చైర్మన్‌లు, లయన్స్ ఘనంగా సన్మానించారు. ఇట్రోడ్ సంస్థకు చెందిన బధిరుల సంగీత విభావరి, నత్య ప్రవంతి కూచిపూడి నత్య కళాక్షేత్రం కళాకారుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. మల్టీపుల్ నాయకులు ఆర్. విద్యాసాగర్ రెడ్డి, తీగల మోహన్ రావు, డా. జి. శ్రీనివాస రెడ్డి, జూలూరి రఘు, కమల్ కిషోర్ ఆగర్ వాల్, సి వెంకటనారాయణ రెడ్డి, వి. లక్ష్మీ, శివప్రసాద్, ఆవుల గోపాల్ రావు, ముచ్చ రాజి రెడ్డి, వివిధ జిల్లా గవర్నర్లు, స్థానిక ఉప జిల్లా గవర్నర్‌లు ఎన్ వెంకటేశ్వర్ రావు, కుందూరు వెంకట్ రెడ్డి, డా చంద్రశేఖర్ ఆర్య, పూర్వ జిల్లా గవర్నర్లు డా సుధాకర్ రెడ్డి, డా లవకుమార్ రెడ్డి, పొట్లపల్లి శ్రీనివాస్ రావు, పోకల చందర్, రవీంద్రనాథ్ గుప్త, బి. వెంకటేశ్వర రావు, జిల్లా క్యాబినెట్ సభ్యులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గండ్ర పరమర్శ

నవతెలంగాణ-రేగొండ

మండలంలోని రావులపల్లి గ్రామానికి చెందిన రావుల ప్రత్యూష ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే గండ్ర పరామర్శించారు. అనంతరం మృతి గల కారణాలు కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకుని ఓదార్చి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి ఎంపీటీసీ గంట గోపాల్ నాయకులు కట్ల చిన్ని, జనార్ధన్ తదితరులు ఉన్నారు.

జిఎస్ఆర్ పరామర్శ

నవతెలంగాణ - శాయంపేట

పేట మండలంలోని మాందారిపేట గ్రామానికి చెందిన బడుగు శ్రీలక్ష్మి ఇటీవల గుండెపోటుతో బాధపడుతూ మరణించారు. బాధిత కుటుంబాన్ని ఆదివారం టిపిసిసి సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ గండ్ర సత్యనారాయణ రావు సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట నాయకులు నిమ్మల రమేష్, బండారి పైడి, కుక్కల బిక్షపతి, సాదు నాగరాజు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న ఫోన్ అప్పగింత

నవతెలంగాణ- పరకాల

సిఈఐఆర్ ద్వార పోగొట్టుకున్న సెల్ ఫోన్‌ను ఆదివారం బాధితురాలు కండక్టర్ శ్రీరామ్ సునీతకు సీఐ పుల్యాల కిషన్ అప్పగించి మానవత్వం చాటుకున్నారు. సీఐ కిషన్ కథనం ప్రకారం పట్టణానికి చెందిన శ్రీరాం సునీత ఆర్టీసీ డిపో పరకాలలో కండక్టర్గా విధులు నిర్వర్తిస్తున్న గ్రామంలో గత 15 నెలల క్రితం సెల్ఫోన్ పోగొట్టుకోగా ఎంతకీ దొరకక పోవడం తో ఇటీవల రాష్ట్ర డిజిపి సెల్ఫోన్ కనుగొనుటకు సిఈఐఆర్ కొత్తగా లాంచ్ చేయడంతో వరంగల్ కమిషనర్ సి పి రంగనాథ్ ప్రకటన వెలువరించడంతో మీ సేవలో అప్లికేషన్ చేసి పోలీసులను సంప్రదించగా సిఈఐఆర్ కోడ్ ద్వారా బాధితురాలు సెల్ ఫోను కనుగొని అప్పగించడం జరిగిందని సీఐ కిషన్ తెలిపారు. సెల్ఫోన్ పోగొట్టుకున్న బాధితురాలు కండక్టర్ సునీత పోలీసు వారికి కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రశాంత్ పాల్గొన్నారు.

అఖండ హరినామ సంకీర్తన

నవతెలంగాణ - శాయంపేట

మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన శ్రీరామ ఆంజనేయ భజన మండలి బందం సభ్యులు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ఆదివారం తిరుమల తిరుపతి దేవస్థానంలో అఖండ హరినామ సంకీర్తన చేశారు. ఈ సందర్భంగా శ్రీరామదాసు భజన మండలి హనుమకొండ జిల్లా అధ్యక్షులు మాందాడి రాజు మాట్లాడుతూ భజనల సంకీర్తనలతో భక్తి భావం పెరిగి, మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బంద సభ్యులు తడక రవి, కోనూరు రాజు, శ్రీధర్, మహేందర్, ప్రభాకర్ రెడ్డి, కుమారస్వామి, శంకర్, చంద్రప్రకాష్ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యంను రైస్ మిల్లులకు ఎగుమతి చేయాలి : వ్యకాస

నవతెలంగాణ - శాయంపేట

మండల పరిధిలోని గ్రామాలలో ఏర్పాటు చేసిన 13 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో పేరుకుపోయిన ధాన్యాన్ని, కేంద్రం నిర్వాహకులు తూకం వేసి, ధాన్యాన్ని రైస్ మిల్లులకు వెంటనే ఎగుమతి చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు చిలకల కొమురయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒక్కొక్క కేంద్రంలో వేలాది బస్తాల ధాన్యం నిల్వలు పేరుకుపోయాయన్నారు. రవాణా కాంట్రాక్టర్ దగ్గర సరిపడా లారీలు లేవని, మూడు మండలాలకు ఒకే కాంట్రాక్టర్ కావడంతో ధాన్యం ఎగుమతి కావటం లేదని మండిపడ్డారు. గతంలో కురిసిన అకాల వర్షాలకు 60 శాతం మాత్రమే పంట చేతికి రాగా, మిగిలిన 40 శాతం పంట నష్టం వాటిల్లిందని, ఉన్న పంటను విక్రయించడానికి రాగా రైతులకు రవాణా కొరతతో కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపులు కాయాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. రైస్ మిల్లర్లు, సివిల్ సప్లై అధికారులు కుమ్మక్కై తాలుపేరుతో చుక్కలు చూపిస్తున్నారని ఉన్నతాధికారులు స్పందించి కొనుగోలు కేంద్రంలోని ధాన్యాన్ని రైస్ మిల్లులకు ఎగుమతి చేయాలని కొమురయ్య కోరారు.

భూపాలపల్లి కోఆర్డినేటర్‌గా కమలాపురం రమేష్



నవతెలంగాణ-ఆత్మకూర్

ఏఐసీసీ అదేశాలతో నియోజకవర్గ లీడర్షిప్ డెవలప్మెంట్ మిషన్ కార్యక్రమంలో భాగంగా భూపాలపల్లి నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్ నియమితులయ్యారు. ఆదివారం ఆత్మకూరు మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో రమేష్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి, పరకాల ఇంచార్జ్ ఇనగాల వెంకట్రాంరెడ్డి కి కతజ్ఞతలు తెలిపారు. పార్టీకి చేస్తున్న సేవలను గుర్తించి నియామకం కల్పించినం దుకు గాను మరింత పార్టీ అభివద్ధికి కషి చేస్తానని తెలిపారు.

ఉపాధ్యాయ పదోన్నతులు చేపట్టి నియామక నోటిఫికేషన్ ఇవ్వాలి

డీటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రమణారెడ్డి, తిరుపతి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

పాఠశాలల పునర్ప్రారంభం లోపు ఉపాధ్యాయుల పదోన్నతులు నిర్వహించి, నియామకాలకు నోటిఫికేషన్ ఇవ్వాలని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి. రమణారెడ్డి, ఎ.తిరుపతి డిమాండ్ చేశారు. ఆదివారం వారు విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర విద్యారంగంలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా ఉపాధ్యాయుల బదిలీల జీఓపై హైకోర్టు స్టే కొనసాగుతున్నందున మొత్తం ప్రక్రియ నిలిచిపోయిందన్నారు. పాఠశాలల్లో వేలాది పోస్టులు ఖాళీగా ఉన్నాయని, విద్యా సంవత్సరం అస్తవ్యస్తంగా నడుస్తున్నదన్నారు. పదోన్నతులు, నియామకాల ద్వారానే ఖాళీ పోస్టులు భర్తీ చేయాల్సి ఉంటుందన్నారు. కావున బదిలీలపై హైకోర్టు తీర్పు వచ్చేలోగా తాత్కాలిక ప్రాతిపదికన పదోన్నతులు చేపట్టాలని, తద్వారా ఏర్పడిన ఖాళీల్లో నియామకాలకు నోటిఫికేషన్ ఇవ్వాల డిమాండ్ చేశారు.ఇప్పటికే ఐదు రాష్ట్రాల్లో సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించారని, సిపిఎస్ రద్దు వాగ్దానం చేసి హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, కేంద్ర బిజెపి విధానాలను వ్యతిరేకిస్తూ పోరాడుతున్న బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలనీ డిమాండ్ చేశారు. అన్ని యాజమాన్యాల ఉపాధ్యాయులకు నెల మొదటి తేదీన వేతనాలు ఇవ్వాలని, ట్రెజరీల్లో ఆమోదం పొంది ఏడాదిగా ప్రభుత్వం వద్ద పెండింగ్ లో ఉన్న బిల్లులన్నింటినీ వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. బకాయి ఉన్న మూడు డిఎలను ప్రకటించాలని, జులై 1, 2023 నుండి నూతన వేతన సవరణ అమలు జరిగే విధంగా తెలంగాణ రెండవ పిఆర్సీ పై నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు.

చల్లా వారి వివాహ వేడుక ఆహ్వానం

నవతెలంగాణ - నడికూడ

పరకాల శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి- జ్యోతి దంపతుల కనిష్ట పుత్రిక జాహ్నవి రెడ్డి - అంకిత్‌రెడ్డి వివాహ ఆహ్వాన పత్రికను చల్లా దంపతుల తరపున నడికుడ మండలం కౌకొండ బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షు లు ముక్కెర రాజు గౌడ్, గ్రామ సర్పంచ్ మేకల రమేష్, ఎంపిటిసి మేకల సతీష్ అలాగే నాయకులు కలిసి గ్రామంలోని ప్రజలందరికీ అందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ముక్కెర సురేష్, గ్రామ రైతు కోఆర్డినేటర్ ఓదెల భాస్కర్, బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు ముక్కెర సురేష్, ఫీల్డ్ అసిస్టెంట్ మేకల రవి, ఏఎంసి డైరెక్టర్ పురేళ్ళ భాస్కర్, రఘుపతి, రవి, సాంబయ్య పాల్గొన్నారు.

అందుబాటులో జీలుగ విత్తనాలు

నవతెలంగాణ -మహాముత్తారం

భూసారం పెంపొందించుటకు జీలుగ విత్తనాలు సబ్సిడీపై పిఏసిఎస్ మహా ముత్తారం నందు 80, క్వింటాళ్లు జీలుగు అందుబాటులో ఉన్నాయని ఏవో సతీష్ ప్రకటనలో తెలిపారు. 30 కిలోల బస్తా ధర 2407 రూపాయలు, సబ్సిడీ 1564.80 రూపాయలుపోను రైతు 842.70/బీ రూపాయలు చెల్లించవలసి ఉంటుందని, కావలసిన రైతులు ఆధార్, పట్ట పాసు పుస్తకంతో మీ గ్రామ సమీపంలోని రైతు వేదికలో ఏఈ ఓ వద్ద పర్మిట్ తీసుకొని, పిఏసిఎస్ మహ ముత్తారం నందు డబ్బులు చెల్లించి బస్తాలు తీసుకోవాలని అన్నారు. పర్మిట్ తీసుకున్న రోజే బస్తాలు తీసుకోవాలని, తర్వాత రోజు బస్తాలకొరకు వెళితే పర్మిట్ నెంబర్ పని చేయదని, ఈ అవకాశం వినియోగించు కోవాలని తెలిపారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్ననాయకులు

నవతెలంగాణ-మహదేవపూర్

సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహాదేవపూర్ మాజీ ఉపసర్పంచి గయాస్ ఖాన్ కుమారుడు వివాహ వేడుకల్లో ఆదివారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు అక్షర ఖురేషి కాంగ్రెస్ నాయకులు కోట సమ్మయ్య యూత్ కాంగ్రెస్ నాయకులు సోహెల్ శంకరయ్య పాల్గొన్నారు.



భక్తులకు పండ్లు పంపిణీ

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని శ్రీ కాళేశ్వరం ముక్తేశ్వర దేవస్థానంలోఆదివారం మాజీ మంత్రి చొక్కారావు వర్ధంతి సందర్భంగా భక్తులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ లింగంపల్లి శ్రీనివాసరావు, ఈవో ఎస్ మహేష్, ఎంపిటిసి మమతా నాగరాజు, సర్పంచి వసంత మోహన్ రెడ్డి, దేవస్థానం డైరెక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
వరంగల్, హనుమకొండ, జనగామ
మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి
సోమవారం 29 మే 2023

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండల కేంద్రంలో జెడ్పీహెచ్ఎస్ కేసముద్రం స్టేషన్ ఉన్నత పాఠశాల 1991-92 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. 31 సంవత్సరాల తరువాత బాల్య మిత్రులందరూ ఒక్కచోట చేరి ఒకరికొకరు తమ ఆప్యాయతలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ తాజుద్దీన్, షేక్ ఖాదర్, గుంజపొడుగు శ్రీనివాస్, వజినెపల్లి సతీష్, వెలిశాల కిరణ్, శాడ సరితారెడ్డి, బండి ప్రభాకర్, బండారు యాకయ్య, కార్పొరేటర్ బాలాజీ నాయక్, తంగెళ్లపల్లి భాస్కర్, వల్లెపు శంకరయ్య, బండారు సునీత, ప్రతాపని అరుణ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

మండలంలోని గూడూరు గ్రామంలో హైస్కూల్లో 1980-81 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంను నిర్వహించారు. ఆత్మీయ సమ్మేళ నంలో గత 42 సంవత్సరాలలో వారి జీవితంలోని కష్టసుఖాలు ఒకరితో ఒకరు పంచుకున్నారు. ఈ రోజు నుంచి బాధలు, సంతోషాలను గ్రూప్ సభ్యులంతా పంచుకోవాలని ప్రతిజ్ఞ చేయడమైనది. చనిపోయిన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ప్రతీ సంవత్సరం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించు కోవాలని తీర్మానం చేసుకున్నారు. ఏదిఏమైనా గత 42 సంవత్సరాల తర్వాత కలిసిన జీవితంలోని అపూర్వ విద్యార్థుల సమ్మేళనం మరువరాని సంఘటనలు, గుర్తులను మిగిల్చిందని వారి వారి ఆశాభావాన్ని గుర్తులను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 17 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



వీవోఏల దీక్షకు సంఘీభావం తెలిపిన జెడ్పీ చైర్మన్

నవతెలంగాణ-బయ్యారం

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత 42 రోజులుగా దీక్ష నిర్వహిస్తున్నటువంటి వీవోఏల దీక్షకు మద్దతుగా ఆదివారం మండలంలో గల దీక్షా శిబిరాన్ని మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జడ్పీ చైర్మన్ కోరం కనకయ్య సందర్శించి సంఘీభావం తెలిపారు. అనంతరం రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి వీవోఏలు హైదరాబాద్ఇందిరాపార్క్ వద్ద చేపట్టనున్న మహాధర్నాలో పాల్గొనేందుకు సహాయ సహకారాలు కోరగా, వెంటనే ఐదువేల రూపాయల ఆర్థికసహాయం అందజేశారు. మండలంలోని కొత్తగూడెం గ్రామ పంచాయతీ లింగగూడెం గ్రామంలో నిర్వహించుకునే ముసలమ్మ తల్లి జాతరకు హాజరై అమ్మవారిని దర్శించుకుని ఏర్పాట్ల కొరకు తనవంతు సహాయంగా ఐదు వేల రూపాయల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పోలేబోయిన వెంకటేశ్వర్లు, చింతా రమ ణ, కూసం మనెమ్మ-రమేష్, కుంజా రామనాథం, మని-రమేష్, కల్తీ కృష్ణవేణి, ఎంపీటీసీ సనప సోమేష్, రాసమల్ల నాగేశ్వరరావు, పగడాల శ్రీనివాస్, నంద గిరి భద్రయ్య, బిజ్జా శ్రీరాములు, కుంజ లక్ష్మయ్య, తొట్టి అశోక్, మడుగు సాంబ మూర్తి, క్రాంతి, అరుణ్, రావూరి సతీష్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

మర్లబడ్డ మానుకోట రాళ్లకు పూజలు

నవతెలంగాణ-మహబూబాబాద్



తెలంగాణ మలిదశ ఉద్యమానికి ఊపిరులూదిన మానుకోట ప్రతిఘటన అని తెలంగాణ ఉద్యమనేత, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు అన్నారు. ఆదివారం మానుకోట రైల్వే స్టేషన్లో మర్లబడ్డ మానుకోట రాళ్ళకు పూజలు చేశారు. ఈసందర్భంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ నాటి సీమాంధ్ర పెట్టుబడిదారు వర్గాల ప్రతినిధి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఓదార్పు యాత్ర పేరుతో తెలంగాణ గుండెలపై కాలుమోపాలని చేసిన ప్రయత్నం విఫలమైందన్నారు. కాల్పులు జరుగుతున్నా ప్రాణాలకు తెగించి కొట్లాడిన నాటి ఘటనకు నేటితో పదమూడేళ్ళు అయిందని గుర్తుచేశారు.మానుకోట రాళ్ళఘటన ప్రపంచ పోరాటాల్లోనే గొప్ప సంఘటనగా కీర్తించారు.అయితేనాటిఉద్యమంలో కీలక పాత్ర పోషించి నిజాయితీగా ఉద్యమం చేసినవాళ్ళు రోడ్డున పడ్డారన్నారు. ఆర్థికంగా, శారీరకంగా తీవ్రంగా నష్టపోయి విలువైన సమయాన్ని కోల్పోయిన ఎంతోమంది ప్రభుత్వ సహాయం కోసం, గుర్తింపు కోసం నిరీక్షించడం బాధాకరమన్నారు. నాటి కాల్పుల్లో గాయపడ్డ వారిని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవ వేల ఉద్యమకారులను, మానుకోట రాళ్ళ వీరత్వాన్ని పాఠ్యపుస్తకాల్లో ప్రచురించి భావితరాలకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాటి కాల్పుల్లో గాయపడ్డ పౌల్ రాజు, తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన గుంజె హన్మంతు, ఉద్యమకారులు కరాటే ఖాజా, గద్దోజు రామ్మూర్తి, తోట సురేశ్‌నాయుడు, కూన వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

బోడ ఎల్లయ్యకు దళిత రత్న అవార్డు

నవతెలంగాణ-గూడూరు



మండల కేంద్రానికి చెందిన బోడ ఎల్లయ్య సేవా కార్యక్రమాలు చేస్తున్నందున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరుపున దళితరత్న అవార్డును మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ ఆదివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో అందజేశారు. బోడ ఎల్లయ్యను శాలువతో సత్కరించి, అవార్డు అందజేశారు. దళిత రత్న అవార్డు రావడానికి సహకరించిన ఎమ్మార్పీఎస్ (టీఎస్) ఉద్యమ నాయకులు మేడి పాపన్న,వంగపల్లి శ్రీనివాస్, పందుల సంజీవ, కోంద్ర ఎల్లయ్య, కత్తి వెంకన్న, కొమ్ము వెంకట్రాం నరసయ్యలకు కృతజ్ఞతలు తెలిపారు.

రామన్నగూడెంలో పోలీసుల కార్డెన్ సెర్చ్

బెల్లం పానకం, గుడుంబా ధ్వంసం-14 ద్విచక్ర వాహనాలు సీజ్

నవతెలంగాణ-కొత్తగూడ



ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని గూడూరు సీఐ యాసీన్ అన్నారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు ఆదివారం మండలంలోని రామన్నగూడెం, లడాయిగడ్డ గ్రామాలలో కొత్తగూడ ఎస్ఐ సిహెచ్.నగేష్, గంగారం ఎస్సై ఉపేందర్‌ల ఆధ్వర్యంలో పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఎటువంటి సరైన ధృవీకరణ పత్రాలు లేని 14 ద్విచక్ర వాహనాలను సీజ్ చేశారు. అనంతరం 800లీటర్ల బెల్లంపానకం, 25 లీటర్ల గుడుంబాను ధ్వంసం చేశారు. అనంతరం సిఐ యాసీన్ ప్రజలతో మాట్లాడుతూ గ్రామాల్లో అనుమానిత వ్యక్తులు సంచరించిన, కనిపించిన సంబంధిత పోలీసులకు సమాచారం అందించాలన్నారు. అర్హత కలిగిన ప్రతియువకుడు పోలీసు ఉద్యోగాలకు ప్రయత్నాలు చేయాలని మెరిట్‌రాకపోయినామరొకసారి ప్రయత్నం చేసి సాధించుకోవాలన్నారు. ఏదైనా సమస్య వస్తే తమను సంప్రదించాలని సంప్రదిస్తే తమ వంతు సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఈ కార్డెన్‌సెర్చ్‌లో ఏఎస్ఐలు, 50 మంది పోలీసులు, సర్పంచ్ భానోత్ సుగుణ కిషన్, ఉపసర్పంచ్ ప్రభాకర్, గ్రామస్తులు, యువకులు మహిళలు పాల్గొన్నారు.

యువతకు ఆదర్శం ఎన్‌టీ రామారావు

నవతెలంగాణ-కాశిబుగ్గ



విశ్వవిఖ్యాత నటుడిగా, పరిపాలన దక్షునిగా ఎన్టీ రామారావు గడిపిన జీవన విధానం యువత కు ఆదర్శప్రాయం అని ఎన్టీఆర్ అభిమాన సంఘం జిల్లా నాయకుడు పాషికంటి రమేష్ అన్నారు. ఆదివారం గ్రేట్ వరంగల్ 14వ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్‌లో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పిట్ట నగేష్ అధ్యక్షతన ఎన్టీఆర్ శత జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పాషికంటి రమేష్ మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన ఘనత ఎన్టీ రామారావుకే దక్కుతుందన్నారు. ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగించడమే ఆయనకు మనమిచ్చే అసలైన నివాళి అన్నారు. అనంతరం ప్రజలకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ అభిమాన సంఘం నాయకులు లాసాని నర్సింగం,ముంద్రాతి శరత్, గ్రామ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు ఆర్యూర్ కుమార్, ఈర్ల రాజేందర్, కొత్తపల్లి యాదగిరి, రమేష్ రెడ్డి, ఓర్సు అంజయ్య, కొమ్ము కుమార్, డా.రవికుమార్, డా.రాజేందర్, హరిబాబు, కస్తూరి భరత్, పిట్ట సుదీర్, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

30న రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

నవతెలంగాణ-జనగామ

ఈ నెల 30 మంగళవారం రోజున రెడ్ క్రాస్ సొసైటీ జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జనగామ జిల్లా ఆసుపత్రి ఆవరణలో గల రక్తనిధి కేంద్రంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు సొసైటీ చైర్మన్ డాక్టర్ డి.లవకుమార్ రెడ్డి తెలిపారు. వేసవి కాలంలో అవసరార్థులకు కావలసిన రక్తం లభించని ఈ పరిస్థితులలో రక్తదానం చేయడం త్యాగనిరతికి తార్కాణం అని అన్నారు. ఆరోగ్యవంతులైన 18 నుండి 60 సంవత్సరాల వయస్సు గల స్త్రీ, పురుషులు అందరూ రక్తదానం చేయవచ్చునని తెలిపారు. రక్త దాతలకు సర్టిఫికెట్స్ ప్రదానం చేస్తారనీ, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు, అభిమానులు, రక్త దాతలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ఉద్యమకారులను విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వం

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కలపల్లి శ్రీనివాసరావు

నవతెలంగాణ-మహబూబాబాద్




తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఉద్యమించిన ఉద్యమకారులను ప్రజా సంఘాలను ఉద్యమ సంస్థలను రాష్ట్ర ప్రభుత్వం విస్మరించిందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కలపల్లి శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం మహబూబాబాద్ సీపీఐ జిల్లా కార్యవర్గ సమావేశం వీర భవన్లో పెరుగు కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేక ఇబ్బందులు కష్టనష్టాలకు ఓర్చి ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను ఉద్యమ సంస్థలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి తగిన గౌరవం ప్రాధాన్యత ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.భారత కమ్యూనిస్టు పార్టీ ఒక జాతీయ పార్టీగా నాడు ఒక ప్రాంతంలో నష్టపోతుందని తెలిసినప్పటికీ తెలంగాణ ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొని సింగరేణి ఆర్టీసీ లాంటి అనేక కార్మికుల సంఘాలను, విద్యార్థి, యువజన మహిళ సంఘాలను ఉద్యమంలో భాగస్వాములను చేసితెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి వెయ్య ఏనుగుల బలం ఇచ్చిన విషయాన్ని మర్చిపోరాదని వారు అన్నారు.తెలంగాణ ప్రాంత వ్యాప్తంగా రైల్ రోకోలు, వంటావార్పు కార్యక్రమాలు, రహదారుల దిగ్బంధనం, సకల జనుల సమ్మె, సాగరహారం, వంటి కార్యక్రమాల్లో పాల్గొని, అనేక కేసులు నిర్బంధాలు ఎదుర్కొని తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో సీపీఐ కార్యకర్తలు ముందు వరసలో నిలిచారని రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ సమాజానికి మరోసారి గుర్తు చేస్తున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారధి మాట్లాడుతూ జూన్2న మహబూబాబాద్ జిల్లావ్యాప్తంగా అన్ని మండల గ్రామ శాఖల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బి.అజయ్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు, రాష్ట్ర సమితి సభ్యులు కట్టబోయిన శ్రీనివాస్,నాయకులు పాండురంగ చారి, వరిపల్లి వెంకన్న, మామిండ్ల సాంబలక్ష్మి, చింతకుంట్ల వెంకన్న, పోగుల శ్రీనివాస్, రేషపల్లి నవీన్,నెల్లూరు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

కేంద్రం గుర్తించే విధంగా రాష్ట్ర అభివృద్ధి : ఎమ్మెల్యే ముత్తిరెడ్డి

బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో గులాబీ నేతల్లో అసంతృప్తి - సమ్మేళనం పోస్టర్ పై సర్పంచును విస్మరించిన నాయకులు





నవతెలంగాణ-బచ్చన్నపేట

కేంద్రం గుర్తించే విధంగా రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని నియోజకవర్గ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఎస్‌వి గార్డెన్లో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు మన సీఎం కేసీఆర్ బచ్చన్నపేట చౌరస్తా కొచ్చి నిలబడిచూడగా కొంతమంది వృద్ధులు మాత్రమే కనబడడంతో వారిని పిలిచి అడగగా మండలంలో బతకడానికి మాకు నీరు లేక వ్యవసాయం కూడా చేసుకోలేని దిక్కులేని పరిస్థితులు ఉన్నామని మాకు పుట్టిన బిడ్డలు నగరాలలో పని చేసుకుంటూ నాలుగైదు నెలలు ఏడాది వరకు వచ్చి 2000, 3000 రూపాయలు ఇచ్చి పోతుంటున్నారని తెలిపారు. ఆ డబ్బులని ఏడాది పొడవుగా ఖర్చు చేయాల్సిన పరిస్థితులు మాకు దాపురించాయని అన్నారు. ఇదిలా ఉండగా నేను కూడా ఉద్యమ సమయంలో మండలంలోని కొన్నే గ్రామం గుండా వస్తుండగా ఓ తల్లి నీటిని వడబోస్తూ కనబడగా ఆమె దగ్గరికి వెళ్లి అడగగా ఈ గ్రామానికి త్రాగు నీరు లేక ఇబ్బందులు పడుతున్నామని రెండు రోజులకు ఓ మారు రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న బావి వద్దకు వెళ్లి సంబంధించిన రైతు లేకపోతే రెండు బిందెలు ఉంటే ఒక బిందె తెచ్చుకొని కాలం గడుపుతున్నామని బోరున విలపించిన సందర్భాలు ఉన్నాయి. దీనితో రాష్ట్రం ఏర్పడ్డాక మొదటి విడత ఎన్నికైన నాకు నీ జనగామ జిల్లా నీటి కొరతకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలకు నీవు వెంటనే నీరు అందించే కార్యక్రమం చేపట్టాలని ఆదేశించడంతో ఎక్కడో ఉన్న గోదావరి నీటిని మొదటి విడతగా మన బచ్చన్నపేట మండలానికి తీసుకురావడం జరిగిందని తెలిపారు.

మండల కార్యకర్తల మధ్య ఆత్మీయ సమ్మేళనం జరుపుతున్న సందర్భంలో మండల కేంద్రానికి చెందిన గ్రామపంచాయతీ వార్డు సభ్యులు బ్యానర్ పై సర్పంచు ఫోటో పెట్టకుండా ఏ రకంగా ఆత్మీయ సమ్మేళనం జరుపుకుంటున్నారని నిలదీశారు. దీనితో జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి వారికి ఎన్ని విధాలుగా నచ్చ చెప్పడానికి ప్రయత్నం చేసినప్పటికీ వార్డు సభ్యులు స్థానిక ప్రజలు వినకపోవడంతో సమ్మేళనం కొంతసేపు ఆపవలసిన దుస్థితి ఏర్పడింది.

ముఖ్యఅతిథిగా హాజరైన నియోజకవర్గ ఇన్చార్జ్ ఎమ్మెల్సీ కోటిరెడ్డి సమావేశానికి హాజరైన కార్యకర్తలకు ప్రభుత్వం ప్రతి ఇంటికి చేకూర్చే సంక్షేమ ఫలాల గురించి వివరించారు. తెలంగాణ రాకముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఏ విధంగా ఉన్నాము. ఇప్పుడు ఎట్లా ఉన్నాము అని విషయాలపై కూలం కుశంగా కార్యకర్తలకు చెప్పే ప్రయత్నం చేశారు.

అయినప్పటికీ కార్యకర్తల్లో ఏ విధమైన ఉత్సాహం కలగలేదని చెప్పవచ్చు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ స మితి అధ్యక్షులు ఇరి రమణారెడ్డి, జడ్పీ వైస్ చైర్పర్సన్ గిరబోయిన భాగ్యలక్ష్మి అంజయ్య, ఎంపీపీ భావన నాగజ్యోతి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు గంగం సతీష్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు దూడల కనకయ్య, పిఎసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, బచ్చన్నపేట సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, నరేట్ల బాల్రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గుర్రపు బాలరాజు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, టిఆర్ఎస్ పార్టీ గ్రామాల అధ్యక్షులు కార్యదర్శులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను కాపాడలేని అధికారులు

సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్

నవతెలంగాణ-బచ్చన్నపేట



ప్రభుత్వ భూములను పేద ప్రజలకు కాకుండా చేయడంలో రెవెన్యూ పోలీసు యంత్రాంగం అత్యుత్సాహం చూపడంలో మండల అధికారులు జిల్లా అధికారులు ముఖ్యపాత్ర పోషిస్తున్నారు అనడంలో మండలంలోని గోపాల్‌నగర్‌లో చోటుచేసుకుంటున్న సంఘటనలే ఉదాహరణలు అని సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ అన్నారు. ఆదివారం మండల కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మండలంలో గత మూడు సంవత్సరాల కాలం నుండి 174 లో ప్రభుత్వ భూమి కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ భూమిగా గుర్తించి రెవెన్యూ అధికారులు బోర్డులు పెట్టడం జరిగింది. మేము గత మూడు సంవత్సరాల కాలంగా అట్టి ప్రభుత్వ భూమిని కబ్జాదారుల నుండి కాపాడాలని అనేక దఫాలుగా తహసిల్దార్, జాయింట్ కలెక్టర్‌కు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. ఇట్టి భూమిలో ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టివ్వాలని వినతి పత్రాలు ఇచ్చిన రెవెన్యూ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా స్పందించిన పాపాన పోలేదు. భూకబ్జాదారులకు కొమ్ముగాసే విధంగా ఈ మండలంలో ఈ జిల్లాలో రెవెన్యూ యంత్రాంగం పనిచేస్తుందని అన్నారు. పేదలకు గుడిసె స్థలాల కోసం కేటాయించాలని పోరాటం చేస్తున్న నాయకులపై అక్రమ కేసులు పెట్టి పోలీసు అధికారులు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారు. దీనిని ప్రజాతంత్ర వాదులు, సామాజిక వాదులు ఖండించాల్సిందిగా విజ్ఞప్తిచేశారు. ఇట్టి ప్రభుత్వ భూమిని రెవెన్యూ అధికారులు పోలీసు యంత్రాంగం భూ కబ్జాదారుల నుండి స్వాధీనం చేసుకొని పేదలకు పంచాలని కోరారు.లేనియెడల సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో పేదల కోసం గుడిసెలు వేసి అందిస్తామని అన్నారు. ఈ సమావేశంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు రావుల రవీందర్‌రెడ్డి, రామగల్ల అశోక్,బోధ సుధాకర్, భూ సాధన కమిటీ నాయకులు పర్వతం నర్సింలు, కడకంచి బాలరాజు, యాదగిరి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

సైనికుల సేవతోనే భారత్ నిద్రపోతుంది

మాజీ సైనికుల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి


నవతెలంగాణ-జనగామ

సైనికుల కష్టం, సేవల ద్వారానే భారత దేశ ప్రజలు నిశ్చింతగా నిద్రపోతున్నారని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక ఎస్ఎమ్ఆర్ గార్డెన్‌లో తెలంగాణ రాష్ట్ర స్థాయి మాజీ సైనికుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం మాజీ సైనికుడు కల్నల్ డాక్టర్ బిక్షపతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శాసనమండలి ఉపాధ్యక్షులు బండ ప్రకాష్, రాష్ట్ర పంచాయతీ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సతీమణి ఎర్రబెల్లి దయాకర్ రావు చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ఎర్రబెల్లి ఉషలతో పాల్గొని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి జ్యోతి ప్రజ్వలన చేశారు. అంతకుముందు స్థానిక అంబేద్కర్ చౌరస్తా నుండి ఎస్ఎంఆర్ గార్డెన్ వరకు మాజీ సైనికులు పరేడును నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి మాట్లాడుతూ సైనికుల త్యాగాల ఫలితంగానే దేశ ప్రజలు స్వేచ్ఛగా నిత్యంతగా జీవిస్తున్నారన్నారు. సైనికుల సేవలకు త్యాగాలకు వేలం కట్టలేమన్నారు. చట్టపరంగా మాజీ సైనికులకు రావలసిన, పొందవలసిన ఫలితాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం, ప్రముఖుల దృష్టికి తీసుకువెళ్తానన్నారు. జనగామ జిల్లాలో మాజీ సైనికుల కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం ప్రభుత్వం తరపున స్థలాన్ని కేటాయిస్తామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బండ ప్రకాష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మాజీ సైనికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ఒకే ర్యాంకుకు ఒకే పెన్షన్ విధానం అమలు చేయడానికి ఇబ్బంది ఏంటి అని ప్రశ్నించారు. అగ్నిపథ్ లాంటి విధానాలను ప్రవేశపెట్టి రక్షణ రంగంలో క్రమమైన ప్రైవేటు కరణను ప్రవేశపెట్టిందన్నారు. రక్షణ రంగ ఉత్పత్తులను ప్రైవేటు రంగాలకు అప్పయ్యపుతుందన్నారు. తెలంగాణలోని అన్ని జిల్లాలలో కేంద్రీయ విద్యాలయాలను కేంద్ర ప్రభుత్వం నెలకొల్పాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో మాజీ సైనికుల సమస్యల పరిష్కారం కోసం అన్ని జిల్లాల్లో జిల్లా కలెక్టర్లతో గ్రీవెన్స్ ఏర్పాటు చేసేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్‌తో మాట్లాడతానని చెప్పారు.

అనంతరం ఎర్రబెల్లి దయాకర్ రావు చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ ఎర్రబెల్లి ఉష మాట్లాడుతూ సైనికుల సేవలకు వెలకట్టలేమన్నారు. వారి వల్లనే దేశ ప్రజలు సుఖంగా జీవిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సైనిక బోర్డు సభ్యులు కన్నన్ రమేష్ కుమార్, మాజీ సైనికులు రవీందర్ రెడ్డి పసల ఏబీఎస్ తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి అధ్యక్షునికి ఉత్తమ అవార్డు

నవతెలంగాణ-పాలకుర్తి



లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి అధ్యక్షుడు షీలా చంద్రశేఖర్‌కు ఉత్తమ అవార్డు లభించింది. ఆదివారం హన్మకొండలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వహించిన సరిగమపదని మల్టిపుల్ ప్రోగ్రాంలో ఉత్తమ అధ్యక్షునిగా అవార్డు అందుకున్నానని లయన్స్ క్లబ్‌ఆఫ్ పాలకుర్తి అధ్యక్షుడు షీలా చంద్రశేఖర్ తెలిపారు. లయన్స్ క్లబ్‌ఆఫ్ పాలకుర్తి ఆధ్వర్యంలో చేపట్టిన పలు సేవా కార్యక్రమాలకు అందించిన జిల్లా గవర్నర్ కన్న పరుశరాములు ఈ అవార్డును అందజేశారని తెలిపారు. ఉత్తమ అధ్యక్షునిగా అవార్డు అందుకున్న చంద్రశేఖర్‌ను లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి కార్యదర్శి చిదురాల మహేందర్ మాజీ అధ్యక్షులు వరై వెంకన్న, సీనియర్ నాయకులు డాక్టర్ మంద బుచ్చిరెడ్డి, ఎండి అబ్బాస్ అలీ, ఎర్రబెల్లి రాఘవరావు, గజ్జి సంతోష్‌లు అభినందించారు.

రజకులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

బహుజన గుడాల ఐక్యవేదిక వ్యవస్థాపకులు సాంబయ్య


నవతెలంగాణ-పాలకుర్తి



రజకులు సామాజిక, రాజకీయ, ఆర్థిక రంగాల్లో అభివృద్ధి చెందితేనే సమాజంలో గౌరవం ఉంటుందని బహుజన కులాల ఐక్యవేదిక వ్యవస్థాపకులు గుమ్మడిరాజుల సాంబయ్య అన్నారు. మండలంలోని గూడూరు గ్రామానికి చెందిన జ్యోతి ఉపేందర్ ఇటీవలే జరిగిన రజక వృత్తిదారుల రాష్ట్ర మూడవ మహాసభలో రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నిక కావడంతో ఆదివారం ఉపేందర్‌ను బహుజన కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సాంబయ్య మాట్లాడుతూ రజకులపై జరుగుతున్న భౌతిక దాడులను అరికట్టేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.రజకుల సమస్యలపై నిరంతరం పనిచేస్తూ,వృత్తిదారుల సమస్యలను,డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్న ఉపేందర్ కృషి అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ పురం మాజీ సర్పంచ్ గిలకత్తుల సుధాకర్ గౌడ్,ప్రముఖ వ్యాపారి కాటబత్తిని సోమేశ్వర్,నాయిని శ్రీనివాస్‌రెడ్డి, బహుజన నాయకులు గ్యార సారంగం, తూడి పరుశురాములు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్‌టీఆర్ శతజయంతి ఉత్సవాలు


నవతెలంగాణ-గార్ల



తెలుగు జాతి కీర్తి పతాకాన్ని ప్రపంచ నలుమూలల వరకు వ్యాపింప జేసి సమాజమే దేవాలయం-ప్రజలే దేవుళ్ళు అని నినాదం ఇచ్చిన మహనీయులు నందమూరి తారకరామారావు అని టిడిపి మండల అధ్యక్షుడు యలమరెడ్డి కృష్ణారెడ్డి అన్నారు. ఎన్‌టిఆర్ శతజయంతి ఉత్సవాలను టిడిపి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎన్‌టిఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జెండాను ఎగురవేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వ హయాంలో ప్రజలకు ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ప్రస్తుతం తెలుగు రాష్ట్రాలతో పాటు, దేశంలో అనేక రాష్ట్రాలలో అమలు అవుతున్నాయని అన్నారు. ఎన్‌టిఆర్ ఆశయసాధన కొరకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పాలు, పండ్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు కత్తి సత్యం, జితేందర్ ఆగర్వాల్, పి.రమేష్, సొసైటీ మాజీ చైర్మన్ పర్చూరి సు జ్ఞాన్ ప్రసాద్, రామ్ జీ, మాధవి, దశరథ్, యాదగిరి, ఎన్‌టిఆర్ అభిమానులు జి.మురళి తారక్, పి.లింగయ్య, టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

42 వ రోజుకు చేరిన వీవోఏల సమ్మె


నవతెలంగాణ-గూడూరు



వీవోఏలు చేపట్టిన సమ్మె ఆదివారం నాటికి 42వ రోజుకు చేరింది. ఎండల సైతం లెక్కచేయకుండా సమ్మెలో పాల్గొంటున్నారు. సీఐటీయూ పిలుపు మేరకు హైదరాబాదులో చేపట్టనున్న ధర్నాకు వెళ్లనున్నట్లు మండల కమిటీ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గూడూరు మండల వీవోఏ యూనియన్ అధ్యక్షురాలు దారం శ్రీలత, కోశాధికారి మల్లపోయిన శ్రీలత, యాకన్న, వసంత, రజిత, భారతి, శారద, మల్లేష్, రాములు, సుధాకర్, కుమారస్వామి పాల్గొన్నారు.

మృతురాలు కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-నెల్లికుదురు



నెల్లికుదురు మండల కేంద్రంలో పోడేటి యాకయ్య తల్లి పోడెటి రాధమ్మ మృతి చెందడంతో ఆమె భౌతిక కాయానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించే కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస మాజీ జెడ్పీటీసీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆమె మృతి బాధాకరమని అన్నారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారితోపాటు కాంగ్రెస్ పార్టీమండల అధికార ప్రతినిధి కుమ్మరికుంట్ల మౌనేందర్, ఓబీసీ మండల అధ్యక్షులు వరిపెల్లి పూర్ణచందర్, వార్డు సభ్యులు బత్తిని అనిత, మల్లయ్య, నాయకులు బరిగల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.


వేం పురుషోత్తం రెడ్డి మృతి బాధాకరం : ఎంపీ రవిచంద్ర

నవతెలంగాణ-కేసముద్రం రూరల్




మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్ రెడ్డి సోదరుడు, మాజీ జడ్పీటీసీ పురుషోత్తం రెడ్డి మృతి పట్ల రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన పుట్టిన ఊరు కేసముద్రం మండలం అర్పణపల్లి గ్రామానికి చెందిన వేం పురుషోత్తమరెడ్డి (68) అర్పణపల్లి గ్రామానికి ఆ రెండు పర్యాయాలు సర్పంచ్‌గా, కేసముద్రం మండలానికి జడ్పిటిసిగా పదవి బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించారు. రోడ్డు ప్రమాదానికిలోనై ఆయన అకాల మరణం చెందడం తీవ్ర బాధాకరమన్నారు. హన్మకొండ హంటర్‌రోడ్డు శాంతినగర్‌లోని పురుషోత్తం రెడ్డి నివాసానికి రవిచంద్ర ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యతో కలిసి వెళ్లి ఆయన పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.ప్రమాదం చోటుచేసుకున్న తీరు గురించి నరేందర్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. పురుషోత్తం రెడ్డి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులను ఎంపీ వద్దిరాజు, ఎమ్మెల్సీ బస్వరాజు పరామర్శించి తమ ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు.ఆయనతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. పురుషోత్తంరెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. ఎంపీ రవిచంద్ర వెంట ప్రముఖ వ్యాపారవేత్తలు కూసం శ్రీనివాసులు, యాకుబ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

దొంతి పరామర్శ...



పర్వతగిరి : వరంగల్ హంటర్ రోడ్‌లోని పురుషోత్తం రెడ్డి నివాసంలో పార్థివదేహానికి నర్సంపేట మాజీ శాసనసభ్యులు ఏఐసీసీ మెంబర్ దొంతి మాధవరెడ్డి పురుషోత్తం రెడ్డి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం వేం నరేందర్‌రెడ్డికి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బొంపల్లి దేవేందర్ రావు, పీసీసీ మెంబర్ సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నర్సంపేట మాజీ మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి, దుగ్గొండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్ర ల్ల బాబు, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వేముల ఇంద్రదేవ్, దుగ్గొండి మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్ రెడ్డి, నర్సంపేట మండల వర్కింగ్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కిరణ్, నెక్కొండ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు హరీశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నమిండ్ల పరామర్శ...



మాజీ జెడ్పీటీసీ సభ్యులు వేం పురుషోత్తం రెడ్డి శనివారం గీసు గొండ మండలం గంగదేవి పల్లి గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న వర్ధన్నపేట నియోజకవర్గ ఇంచార్జ్ నమిండ్ల శ్రీనివాస్ హంటర్ రోడ్డులోని పురుషోత్తం రెడ్డి స్వగృహంలో పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఆయనతో పాటు వర్ధన్నపేట నియోజకవర్గం కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

వరంగల్‌లో ఎంపీ వద్దిరాజు పరామర్శలు


నవతెలంగాణ-వరంగల్



వరంగల్ తూర్పు నియోజక వర్గంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఆదివారం పలు కుటుంబాలను పరామర్శించారు. బీఆర్ఎస్ నాయకుడు రాజనాల శ్రీహరి తల్లి సత్యవతి మృతి చెందగా ఎంపీ వద్దిరాజు రవి చంద్ర వరంగల్ చౌరస్తా సమీపాన కొండూరి వారి వీధిలోని శ్రీహరి సోదరుడు మురళి ఇంటికి వెళ్లి ఆమె చిత్రపటానికి పూలు చల్లి శ్రద్ధాంజలి ఘటించారు.ఆ తర్వాత శ్రీహరి కుటుంబ సభ్యులను వద్దిరాజు పరామర్శించారు.అనంతరం వరంగల్ మండీ బజారులోని ప్రముఖ బిర్యానీ హోటల్ యజమాని ఖుర్షీద్ సోదరుడు జావీదు కూతురు ఇటీవల మృతి చెందగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవి చంద్ర శాసనమండలి సభ్యులు బస్వరాజు సారయ్య, రోడ్లు, భవనాల అభివృద్ధి సంస్థ చైర్మన్ మెట్టు శ్రీనివాసులతో కలిసి జావీదు, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం వరంగల్ తూర్పు నాయిబ్రాహ్మణులు,జాగృతి సభ్యుల ఆధ్వర్యంలో రాజ్యసభ సభ్యులుగా సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా పూల గుచ్చం అందజేసి, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కూసం శ్రీనివాస్, తోట హరీష్, కస్తూరి సతీష్, కృష్ణ, గంద్ర భాస్కర్, వినయ్, నవీన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రాజనాల శ్రీహరిని పరామర్శించిన పలువురు నేతలు

నవతెలంగాణా-మట్టేవాడ



వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు రాజనాల శ్రీహరి తల్లి రాజనాల సత్యకళావతి ఇటీవల గుండెపోటుతో మరణించిన విషయం తెలుసుకొని రాజనాల శ్రీహరికి పలువురు అధికార పార్టీ, ప్రతిపక్ష నాయకులు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పరామర్శించిన వారిలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఆర్టిసి చైర్మన్ మెట్టు శ్రీనివాస్, వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్, కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ రాజేశ్వర్ రావు దంపతులు, మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్యలు తమా ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూసం శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు మర్రి రవి, బండ్ల సురేందర్, సందత్, కోలా గోపాల్, పోలేపాక ప్రసాద్, జస్వ కుమార్‌తో పాటు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో కాడెద్దు మృతి

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని మునిగలవీడు గ్రామ శివారు జయరాం తండాలో కా డెద్దు ఎద్దు విద్యుత్తు షాక్ తగలడం తో అక్కడక్కడికి మృతి చెందిందని జరిగిన నష్టాన్ని ప్రభుత్వం అధికారు లు స్పందించి ఇప్పించాలని బాధితు డు గుగులోతు బాలు ఆదివారం కోరారు. బాధితుడు బాలు మాట్లాడుతూ మేత కోసం వెళ్తుండగా గ్రామం శివారులో ట్రాన్స్ఫార్మర్ ఉండగా నా ఎద్దు విద్యుత్ షాక్‌తో మృతి చెందిందన్నారు. ఎద్దుమృతి చెందడంతో 70 వేల రూపాయల నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.



ప్రకటన

ఇందుమూలముగా సమస్త జనులకు తెలియచేయునది ఏమనగా మహబూబాబాద్ జిల్లా, కురవి మండలం/పట్టణము, చింతపల్లి గ్రామము/ఏరియా/లొకాలిటీ/పట్టణ పరిది లో కల ఇ.నెం: 1-13/2 అను నెంబరుతో కల స్థిరాస్తి ఇంటిని శ్రీ దొంగలి నరేష్ తండ్రి: మల్లయ్య నివాసం: చింతపల్లి గ్రామము/పట్టణము అను వారు లోగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయము మహబూబాబాద్ వారి నందు రిజిష్టర్ కాబడిన క్రయ/గిఫ్టు దస్తావేజు నెం: 5518/2023 తేది: 5-5-2023 ద్వారా క్రయ/గిఫ్టు పొంది యాజమాని అయి ఉన్నారు. సదరు స్థిరాస్తి ని టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఖమ్మం బ్రాంచి (టిసిహెచ్‌ఎఫ్ఎల్) నందు తనఖా చేసి ఋణమును పొందదలచినారు. కావున ఇట్టి స్థిరాస్తిపై ఎవరికయినా అభ్యంతరములుగానీ ఆక్షేపణలుగానీ ఉన్నట్లయితే నేటి నుండి 7 రోజులలోగా లిఖితపూర్వాకముగా తెలియపరచగలరు. లేని పక్షములో ఇట్టి స్థిరాస్తి పై ఎటువంటి అభ్యంతరములుగానీ ఆక్షేపణలుగానీ లేవని బావించబడును.

ఇట్లు
కె.ఉపేందర్ రెడ్డి,
న్యాయవాది, ఇ.నెం: 15-9-85,
కవిరాజ్ నగర్, ఖమ్మం
సెల్: నెం: 91213-69901.
(నా క్లయింట్ టిసిహెచ్ఎఫ్ఎల్ వారి నిబంధనల ప్రకారం జారీ చేసిన ప్రకటన)

దివ్యాంగులకు బస్ పాస్‌ల పంపిణీ



నవతెలంగాణ-దేవరుప్పుల

ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు తర్వాత ప్రయాణికులకు ఆర్టీసీ సేవలు మెరుగయ్యాయని చిన్నమాడూర్ సర్పంచ్ వంగ పద్మ వెంకటేశ్వర్లు అన్నారు.ఆదివారం గ్రామంలోని 60 మంది దివ్యాంగులకు (వికలాంగులు) సొంత ఖర్చులు వెచ్చించి బస్ పాసులను ఆర్టీసీ వారి సౌజన్యంతో సర్పంచ్ వంగ పద్మ వెంకటేశ్వర్లు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసీ ప్రయాణం సురక్షితమని ప్రతీ ఒక్కరు ఆర్టీసీ ప్రయాణాన్ని కొనసాగించి సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామంలోని దివ్యాంగులు సొంత ఖర్చుతో బస్సు పాస్‌లు అందించిన గ్రామ సర్పంచ్ వంగ పద్మ వెంకటేశ్వర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన నాయకులు వంగ అర్జున్, గ్రామ పార్టీ అధ్యక్షుడు జనగాం సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డికి స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-మట్టెవాడ

గీసుకొండ మండలంలో రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలైన కేసముద్రం మాజీ జడ్పీటిసి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వేంనరేందర్ రెడ్డి సహోదరుడు వేం పురుషోత్తం రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించడానికి వరంగల్ నగరానికి విచ్చేసిన టిపిసిసి అధ్యక్షులు ఏనుగుల రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకుడు ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు స్వాగతం పలికారు. కాంగ్రెస్ రేణులతో కలిసి యాక్సిడెంట్లో మరణించిన పురుషోత్తం రెడ్డి నివాసానికి చేరుకొని వేం నరేందర్ రెడ్డిని పరామర్శించారు. పురుషోత్తంరెడ్డి కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి ధైర్యం చెప్పారు. ఆయనతో పాటు నాయిని రాజేందర్ రెడ్డి, ఎర్రబెల్లి స్వర్ణ, సిరిసిల్ల రాజయ్య, ఇనగాల వెంకట్రామిరేడ్డి, నమిండ్ల శీను, ఎంబాడి రవీందర్, జన్ను రవి, జిల్లా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధికి ఆమడ దూరంలో మేజర్ జీపీ

ప్రజాప్రతినిధులు, అధికారుల నిర్లక్ష్యం : శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-బయ్యారం

అభివృద్ధికి ఆమడ దూరంలో బయ్యారం మేజర్ గ్రామ పంచాయతీ ఉన్నదని కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయములో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఆదివారం మాట్లాడుతూ గ్రామ పంచాయితీ అభివృద్ధి సిసి రోడ్ల కోసం కేటాయించిన 2022-23 జాతీయ ఉపాధి నిధులు 70 లక్షలు అభివృద్ధి నిధులు మురిగిపోయాయని, ఈ విషయం పై పట్టి పట్టనట్లు ప్రజాప్రతినిధులు, అధికారులు వ్యవహరిస్తున్నారని అన్నారు. గ్రామ పంచాయితీలో సుమారు 15 రోడ్లు అధ్వానంగా ఉండి గుంటల మయంగా ఉన్నదని,వర్షంవస్తే రోడ్లు అన్ని బురదమయం అయ్యి ప్రజలు ఇబ్బందుల పాలు అవుతుంటే అభివృద్ధి కొరకు వచ్చిన అరకొర నిధులను దుర్వినియోగం చేయడం సిగ్గుచేటన్నారు. ఉమ్మడి రాష్టంలో చేసిన అభివృద్ధి పనులు తప్ప స్వరాష్ట్రం సిద్ధించి 10 సంవత్సరాలు అయినప్పటికి బయ్యారం మేజర్ గ్రామపంచాయితీలో జరిగిన అభివృద్ధి శూన్యమని, అభివృద్ధి పట్ల ప్రజాప్రతినిధులకు వున్న చిత్తశుద్ధి తేట తెల్లం అయ్యిందని తెలిపారు. వచ్చిన నిధులు వినియోగించు కోవడంలో విఫలమైన ప్రజాప్రతినిధులు, అధికారులు సమాధానం చెప్పాలని కోరారు.

పోడు రైతులందరికీ పట్టాలు ఇవ్వాలి

రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-బయ్యారం

అటవీ హక్కుల చట్టం ప్రకారం పోడు సేద్యంలో ఉన్న రైతులందరికీ వెంటనే పట్టాలు ఇవ్వాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు, అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత పాలకులు అటవీ హక్కుల చట్టాన్ని సక్రమంగా అమలు చేయకుండా పోడు రైతులకు అరకొర పట్టాలిచ్చి చేతులు దులుపుకున్నారని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే పోడు రైతులకు జరిగిన అన్యాయాన్ని సరి చేస్తూ 2014 జూన్ 2 తెలంగాణ ఆవిర్భావం నాటికి పోడు సేద్యంలో ఉన్న రైతులందరికీ వెంటనే పట్టాలు ఇస్తామని చెప్పిన కేసీఆర్ ఇచ్చిన మాటను నిలబెట్టకో పోగా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఎనిమిది సంవత్సరాలలో ఏ ఒక్క పోడు రైతుకు కూడా పట్టా ఇవ్వలేదని, పైగా ఫారెస్ట్ వాళ్లను పోడు రైతులపై ఉసిగొలిపి హరితహారం పేరుతో గత 30-40 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న భూములను గుంజుకొని, పోడు రైతులను మహిళలను అనేక రకాల చిత్రహింసలకు, నిర్బంధాలకు గురిచేసి తప్పుడు కేసులు వేల సంఖ్యలోబనాయించడం జరిగిందని పేర్కొన్నారు. పోడు రైతులు, రాజకీయ పార్టీలు, అన్ని ప్రజా సంఘాల పోరాటాల ఫలితంగా పోడు రైతులందరికీ పట్టాలిస్తామని చెప్పిన కేసీఆర్ ప్రభుత్వం పట్టాలు ఇవ్వకుండా సర్వేల పేరుతో కల్లబొల్లి మాటలతో కాలం గడుపుతూ, చిట్ట చివరకు పోడు రైతుల కోపాగ్నికి గురికాక తప్పదని తెలుసుకున్న కెసిఆర్ ప్రభుత్వం ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పోడు రైతులందరికీ పట్టా ఇస్తామని ప్రకటించడం జరిగిందని తెలిపారు. కానీ 2021 నవంబర్ 8 నుండి పోడు రైతుల పెట్టుకున్న దరఖాస్తులను పరిగణంలోకి తీసుకుంటామని చెప్పిన ప్రభుత్వం ప్రతి రైతుకు 2006 అటవీ హక్కుల చట్టం ప్రకారం 10 ఎకరాలకు పట్టా ఇవ్వాల్సి ఉండగా అరకొరగా ప్రతి రైతుకు మూడు సెంట్ల నుండి రెండు మూడు ఎకరాల వరకే ఇస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. పోడు పట్టాలలో రాజకీయ జోక్యాన్ని నివారించాలని, ఫారెస్ట్ వాళ్ల బలవంతంగా గుంజుకున్న పోడు భూములను రైతులకు అప్పగించాలని, పోడు పట్టాల వివరాలను గ్రామ సభల ముందు పెట్టాలని, పోడు రైతులపై పెట్టిన కేసులన్నింటిని వెంటనే ఎత్తివేయాలని కోరారు. లేనియెడల పోడు సాగు రైతులందరూ సాగు చేసుకుంటున్న భూములన్నింటికీ పట్టాలి ఇచ్చేంతవరకు సమరశీల పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని పోడు రైతులందరికీ పిలుపు నిచ్చారు.

సీపీఐ(ఎం) నాయకుల పై దాడిని ఖండిస్తున్నాం

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సీహెచ్.రంగయ్య



నవతెలంగాణ-వరంగల్

శివనగర్ సీపీఐ (ఎం) నాయకులపై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని సీపీఐ(ఎం) వరంగల్ జిల్లా కార్యదర్శి సీ హెచ్.రంగయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారం రోజుల క్రితం మైశయ్య నగర్ సమీపంలోనీ సర్వే నెంబర్ 321 ప్రభుత్వ భూమిలో సీపీఐ (ఎం) ఆధ్వర్యంలో ఇల్లు లేని నిరుపేదలను సమీకరించి భూ పోరాటాలు చేస్తూ గుడిసెలు వేసుకున్నారు. వాటిని విచ్ఛిన్నం చేయడానికి స్థానిక బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, అనుచరులను ప్రోత్సహిస్తూ సీపీఐ(ఎం) నాయకురాలు నలిగంటి రత్నమాల మీద దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అనునిత్యం పేద ప్రజల కోసం పోరాడుతున్న సీపీఐ(ఎం) నాయకులపై భౌతిక దాడులు చేయడం ప్రజాస్వామిక పద్ధతి కాదనీ హెచ్చరించారు. ఒకపక్క బీఆర్ఎస్ ప్రభుత్వం జీవో 58 ప్రకారం ప్రభుత్వ స్థలాలలో ఇల్లు కట్టుకునీ నివాసం ఉంటున్న వారికి పట్టాలు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నారు.ఈ విషయాన్ని స్థానిక బీఆర్ఎస్ నాయకులు దీనిని గమనించాలన్నారు. సీపీఐ(ఎం) నాయకుల పోరాటాల ద్వారానే వేలాదిమందికి ఇళ్ల స్థలాలు కేటాయించడంతో పాటు మౌలిక వసతులు కల్పించారని పేర్కొన్నారు. జిల్లాలోని అనేకమంది పేద ప్రజలు ఇళ్ల స్థలాల కోసం భూ పోరాటాలు చేస్తున్నారని, ఇచ్చిన హామీలు అమలు చేయాల్సిన బాధ్యత బీఆర్ఎస్ నాయకుల పైన ఉందన్నారు. పేద ప్రజల ఓట్ల ద్వారా గెలిచిన ప్రజా ప్రతినిధులు ఇళ్ల స్థలాలు, పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

నేడు పాలకుర్తి, దర్దేపల్లిలో ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-పాలకుర్తి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలతో పాటు ప్రజలను చైతన్యం చేసేందుకే ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నామని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, ఎంపీపీ నల్ల నాగిరెడ్డిలు అన్నారు. ఆదివారం పాలకుర్తి,దర్దేపల్లి, కొండాపురం గ్రామాల్లోని ఎంపీటీసీ పరిధిలోగల గ్రామాల్లో కార్యకర్తలతో కలిసి సమావేశాన్ని ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశాలకు జడ్పీ ఫ్లోర్ లీడర్ శ్రీనివాసరావు, జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి మదర్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు వీరమనేని యాకాంతరావు, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు మాట్లాడుతూ పాలకుర్తి,దర్దేపల్లిలో నేడు నిర్వహించే ఆత్మీయ సమ్మేళనాలను విజయవంతం చేయాలని కోరారు. ఆత్మీయ సమ్మేళనానికి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరవుతున్నారన్నారు. ఉదయం 8 గంటలకు పాలకుర్తిలో గల బృందావన్ గార్డెన్‌లో, మధ్యాహ్నం 12 గంటలకు ధర్దేపల్లిలో ఆత్మీయ సమ్మేళనాలను నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ ఇంచార్జిలు చిక్కుడు రాములు, కమ్మగాని రమేష్ గౌడ్, భూమ రంగయ్య, సర్పంచులు ఇమ్మడి ప్రకాష్, ధారావత్ బాలు నాయక్, లావుడియా శాంతమ్మ, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ లావుడియా దేవా నాయక్, పాలకుర్తి సొసైటీ చైర్మన్ బొబ్బల అశోక్ రెడ్డి, వైస్ చైర్మన్ కారుబోతుల వేణు, మాజీ చైర్మన్ కటారి పాపారావు, వెలమ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా డైరెక్టర్ వీరమనేని సోమేశ్వర్ రావుతో పాటు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ పరీక్షల ముఠా అరెస్ట్

నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ నగరంలో లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్న ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు. మే 15వ తేదీన గోపాల్ పూర్‌లో గజిని అద్దెకు తీసుకొని ముఠాను అరెస్టు చేసిన నేపథ్యంలో సిపి రంగనాథ్ సూచనల మేరకు పోలీసులు తమదైన శైలిలో స్ట్రింగ్ ఆపరేషన్‌ను ఆదివారం నిర్వహించినారు. ములుగు రోడ్డులోని ఒక ఆస్పత్రిలో మహిళా ఎస్ఐని అబార్షన్ కోసం అని పంపించి నిందితులను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ప్రైవేట్ వైద్యులు, అర్ఎంపిలు సహా 10 మందిని అరెస్ట్ చేసినట్లు పోలీసులు చెప్పారు. ములుగు రోడ్‌లోని ప్రైవేట్ ఆస్పత్రిలో 100 కుపైగా అబార్షన్లు జరిగాయని, లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్టు పోలీసులు అధికారులు గుర్తించారు. స్ట్రింగ్ ఆపరేషన్ పై పూర్తి లోతైన విచారణ చేసిన అనంతరం వివరాలను అందిస్తామని పోలీసులు పేర్కొన్నారు. డిఎంఅండ్‌హెచ్ఓ కార్యాలయానికి కూతవేటు దూరంలోనీ ఉన్న ములుగు రోడ్డులోని ఈ ఆసుపత్రిలో ఇంత తథంగం జరుగుతున్న వైద్య అధికారులకు తెలియకపోవడంలో ఆంతర్యం ఏమిటని ఒకవేళ జిల్లా వైద్య అధికారులకు తెలిసినా ఆమ్యామ్యాలకు అలవాటుపడి చూసి చూడనట్లు వ్యవహరించి ఉంటారని పలువురు విమర్శిస్తున్నారు. ఒకవైపు పిసిపిఎన్డిటి చట్టం పగడ్బందీగా అమలు చేస్తున్నట్లు లింగ నిర్ధారణ పరీక్షలు చేసి అబార్షన్లు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పుకోవడమే తప్ప ఆచరణలో వైద్య ఆరోగ్య శాఖ అధికారుల చర్యలు శూన్యమని పోలీసులు చేసిన ఆపరేషన్ ద్వారా ప్రజలకు తేటతెల్లమయింది.

తొమ్మిదేళ్లుగా స్వరాష్ట్రంలో సుపరిపాలన

మరో మారు కేసీఆర్‌ని ఆశీర్వదించాలి - ఆత్మీయ సమ్మేళనంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

సంక్షేమ, అభివృద్ధి పథకాల రూపంలో ప్రతి ఇంట్లో సీఎం కేసీఆర్ ఉంటారని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివద్ధి గ్రామీణ మంచి నీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మండలంలోని చీకటాయపాలెం, చెర్లపాలెం, గోపాలగిరి గ్రామాలు కలిపి చెర్లపాలెం గ్రామ శివారులో, అలాగే, కర్మాల, అమర్ సింగ్ తండా, దుబ్బా తండా, హరిపిరాల గ్రామాలు కలిపి హరిపిరాల గ్రామ శివారులో బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాల్లో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అంతకుముందు చెర్లపాలెంలో 20 లక్షలతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నెలకొల్పిన అంబేద్కర్ విగ్రహాన్ని మంత్రి ఆవిష్కరించారు. గ్రామంలో సిసి రోడ్డు పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ కార్యకర్తలే నా బలం.. ప్రజలే నా బలగమని.. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఇంటింటికీ అందాయని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీల కుట్రలను తిప్పికొట్టాలన్నారు. పంట దళారులపాలు కాకుండా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి ప్రతి గింజనూ ప్రభుత్వమే కొనుగోలు చేస్తున్నదన్నారు. 24 గంటల కరెంటు ఇస్తుండడంతో ఓర్వలేని కేంద్రం ఉచిత కరెంటును నిలిపివేస్తే రాష్ట్రానికి రూ.30 వేల కోట్లు ఇస్తానని చెప్పినా వినకుండా సీఎం కేసీఆర్ రైతుల సంక్షేమం కోసం ఉచిత కరెంటు ఇస్తూ కేంద్రం నిర్ణయాన్ని తిరస్కరించినట్లు తెలిపారు.కేంద్రంలోని మోదీ సర్కారు తెలంగాణపై అడుగడుగునా వివక్ష చూపుతున్నదని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీ వచ్చే ఎన్నికల్లో ఘన విజయం సాధించి మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో ఏవిధంగా పాల్గొని రాష్ట్రాన్ని సాధించుకున్నామో అదే తరహాలో బీఆర్ఎస్ పార్టీని మూడోసారి అధికారంలోకి తీసుకువచ్చేందుకు పార్టీ శ్రేణులు కలిసికట్టుగా పనిచేయాలని పిలుపు నిచ్చారు. మోదీ తెలంగాణపై క్షక్షగట్టి ఈడీ, సీబీఐ, ఐటీ వంటి సంస్థలతో దాడులు చేయిస్తున్నారని ఆరోపించారు. దేశ వ్యాప్త మార్పు కోసం బీఆర్ఎస్ పోరాటం చేస్తుందని వివరించారు. పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఒక్కో గ్రామంలో రూ. కోటి మేర నిధులు ఖర్చు చేసినట్లు తెలిపారు. అభివృద్ధి పథంలో చర్లపాలెం గత ఐదేళ్లలో 35 కోట్లతో అభివృద్ధి చేశాను. గోపాలగిరిలో పెట్టబోయే ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీలో స్థానికులకే ఉద్యోగ అవకాశాలు లభించేలా చేస్తాను. చర్లపాలెం బొడ్రాయి పండుగ మొత్తం ఖర్చును భరిస్తానని, గ్రామంలోని పురాతన దేవాలయ పునరుద్ధరణ పూర్తి చేస్తానని, డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు స్థలం ఇచ్చిన దాతలకు ఉపాధి అవకాశం కల్పిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జెడ్పీటీసి మంగళపల్లి శ్రీనివాస్, రైతుబంధు సమితి మండల కో-ఆర్డినేటర్ అనుమాండ్ల దేవేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, సీనియర్ నాయకులు చిదిరాల చంద్రయ్య, సర్పంచులు సట్ల నాగలక్ష్మి, బూర్గుల సరోజన సరోజన,రావుల మమతారెడ్డి, ధర్మారపు శ్రీనివాసరావు, సేగ్యం సురేఖ, శీలం లింగన్నగౌడ్, అపావత్ సురేష్ ఈజీఎస్ రాష్ట్ర డైరెక్టర్ లింగాల వెంకటనారాయణ గౌడ్, డీసీసీబీ డైరెక్టర్, పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, వైస్ ఎంపీపీ ఇట్టే శ్యామ్ సుందర్ రెడ్డి, ఎంపీటీసీలు వల్లపు గోపమ్మ, అలివేలు, ధర్మారపు కిరణ్, నాయకులు రామ సహాయం కిషోర్ రెడ్డి, రాయిశెట్టి వెంకన్న, అంకూస్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యాన్ని తొందరగా దిగుమతి చేయాలి : ఎమ్మెల్యే శంకర్ నాయక్



నవతెలంగాణ-నెల్లికుదురు

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేసినటువంటి వరి ధాన్యాన్ని గోడౌన్లలో తొందరగా దిగుమతి చేయాలని నెల్లికుదురు పిఎసిఎస్ చైర్మన్ లక్ష్మీ చంద్రశేఖర్ రెడ్డికి సూచించినట్లు ఎమ్మెల్యే శంకర్ నాయక్ తెలిపారు. నెల్లికుదుర్ మండలంలోని రామన్నగూడెం గ్రామంలోని ధాన్యం నిలువచేసే గోదామును ఆకస్మిక తనిఖీ చేసిన సమస్యలను అడిగి తెలుసుకునే కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లికుదురు మండలం రామన్నగూడెం గ్రామంలో గత రెండు సంవత్సరాల క్రితం పిఎసిఎస్ ఆధ్వర్యంలో నిర్మించిన దాన్యం గోడౌన్‌కు నేడు మండలంలోని వివిధ కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన ధాన్యం ఏలా దిగుమతి అవుతుంది, గోడౌన్లలో నిల్వ సామర్థ్యం ఎంత అని ఇక్కడ సమస్యలు ఏమైనా ఉన్నాయా..? అని ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా త్వరగా ధాన్యాన్ని గోడౌన్లకు దిగుమతి చేయాలని అక్కడ పనిచేస్తున్న హమాలీలతో, సంబంధిత అధికారులతో మాట్లాడి తొందరగా దిగుమతి చేసే కార్యక్రమాన్ని తీసుకోవాలన్నారు. ఇక్కడికి వివిధ వాహనాలలో వచ్చిన ధాన్యాన్ని ఎక్కువసేపు దిగుమతి చేయకుండా ఆపవద్దని అన్నారు. ధాన్యం రాగానే తొందరగా దిగుమతి చేసి పంపాలని అన్నారు. నిర్వాహకులు కూడా ఇక్కడ ఏ సమస్య లేకుండా స్పందించి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ లక్ష్మ చంద్రశేఖర్‌రెడ్డి, మాల మహానాడు మండల అధ్యక్షుడు కారం ప్రశాంత్, తేళ్ల శ్రీను, సీఈవో మందారపు యాదగిరి. హమాలీలు నాయకులు పాల్గొన్నారు.



'నవతెలంగాణ' కథనంతో ఇంటికి చేరిన కొమురయ్య

వృద్ధునికి అండగా నిలిచిన పోలీసులు

నవతెలంగాణ-రాయపర్తి

జర్నలిస్ట్ అంటే కలం పట్టిన సైనికుడు.. అక్షరాలను తూటాల్లా చేసుకుని అవినీతి లొసుగులను బయటకులాగే వేటగాడు.. ఇతనిది మంచిని బ్రతికించాలనే ఆరాటం..బాధితుల కోసమేపోరాటం..జర్నలిజం బ్రతుకుఅక్షరాల వెంట పరిగెడుతుంది అభాగ్యులకు అండగా నిలుస్తుంది అనే విషయాన్ని **'నవతెలంగాణ'** మరోసారి రుజువు చేసింది. కాటికి కాళ్లు చాపే వయసులో ఉన్న రేచీకటి వృద్ధుని ఆస్తిని (సుమారు రెండు కోట్ల) సొంత బావమరుదులు వాటాలుగా పంచుకొని రాయపర్తి మండల కేంద్రం శివారు నిర్మానుష్య ప్రదేశంలో చెట్ల కింద అర్ధాంతరంగా వదిలేసి వెళ్లగా అనుదినం జనస్వరంగా నిలిచే **'నవతెలంగాణ'** దినపత్రిక "అండగా నిలవాల్సిన వారే.. అనాథను చేశారు.." అనే శీర్షికతో చిన్నాల కొమురయ్య విషాద గాథ గురించి కథనం ప్రచురించగా వర్ధన్నపేట సిఐ గడ్డం సదన్ కుమార్, స్థానిక తహశీల్దార్ కుసుమ సత్యనారాయణ వెంటనే స్పందించి వృద్ధుడిని ఇంటికి తరలించారు. సిఐ కొమురయ్యకు సపర్యలు చేసి కొత్త బట్టలు, పండ్లు ఇచ్చి కూలర్ ఏర్పాటు చేశారు. తన బావమరుదులు చందుపెద్ద సాయిలు, చందు కొమురయ్య, చందు పర్వతాలకు కౌన్సిలింగ్ ఇచ్చారు. నేటి నుంచి కొమురయ్య బాగోగులు బావమరుదులు తప్పకుండా చూడాలన్నారు. లేనియెడల చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. కొమురయ్యకు శాశ్వతంగా కూడు, గూడు ఏర్పాటు చేసేంతవరకు అనుదినం పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. పండుటాకు వంటి కొమురయ్య సమస్యను వెలికి తీసి.. పరిష్కారం దిశగా ప్రయత్నించి ప్రత్యేక కథనం ప్రచురించిన **'నవతెలంగాణ'** దినపత్రికను సిఐ అభినందించారు. సిఐతోపాటు తుళ్ల సంపత్, రవీందర్, సత్యం, రఫీ, సోమ్లా నాయక్, తదితరులు ఉన్నారు.

పేద కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేత



నవతెలంగాణ-పెద్దవంగర

మండలంలోని అవుతాపురం గ్రామానికి చెందిన ఆలేటి ఐలయ్య-పుష్ప దంపతుల కుమార్తె అఖిల వివాహం కోసం మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు, గ్రామానికి చెందిన తోటకూర శ్రీనివాస్ ఆదివారం 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ పార్టీ కోసం కష్టపడి పనిచేసే కార్యకర్తల కుటుంబాలకు అన్ని విధాల అండగా ఉంటామన్నారు. రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ రాజ్యమేనని, పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఆయన వెంట గ్రా మ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాసోజు సోమచారి, నాయకులు బొమ్మెరబోయిన సో మయ్య, రాజు, రవి. పగిడిపాల గోపాల్, బొదేపేళ్ళి సందీప్, కోతి శ్రీకాంత్, గద్దల స్వామి, సుధాకర్, గాదేరాజు వెంకటేష్, యాకయ్య తదితరులు ఉన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



నవతెలంగాణ-లింగాలఘనపురం

గ్రామ స్థాయి నుంచి పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సైనికులా పని చేయాలని భాగ్యనగర్ ఇంచార్జి కెవి ఎల్ఎన్‌రెడ్డి అన్నారు.ఆదివారం మండల కేంద్రంలో గౌడ సంఘం భవనం భారతీయ జనతా పార్టీ మండల స్థాయి కార్యవర్గ సమావేశం మండల అధ్యక్షుడు గోరిగె సంపత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా భాగ్యనగర ఇంచార్జ్ కెల్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ ఎడునూరి నాగరాజు, నల్ల బాబురావు, ఉపేందర్, నరేష్, నాగరాజు, మధు, రమేష్, నాగరాజు, రాజు, ఆదిత్య, ఆంజనేయులు, కార్తీక్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

20 ఏళ్ల సుదీర్ఘ విరామం అనంతరం ఒకే పాఠశాలలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులందరూ ఒక్క చోట కలుసుకున్నారు. పాఠశాల జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. బాల్యంలో విడిపోయిన మిత్రులందరు ఒక్కచోట కలవడంతో వారి ఆనందానికి హద్దే లేకుండా పోయింది.ఆదివారం మండలంలోని చర్లపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2002-03 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం వైభవంగా నిర్వహించారు. రెండు దశాబ్దాల క్రితం విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువాలు పూలదండలతో సత్కరించారు. గురువులకు పాదపూజ చేసి గౌరవించారు. ఆశీస్సులు పొంది అనుభూతి చెందారు.తమ విద్యార్థులు ఉన్నత స్థాయిల్లో స్థిరపడ్డారని తెలుసుకున్న ఉపాధ్యాయులు ఆనందించారు. ఉపాధ్యాయులతో అనుబంధం, స్నేహితులతో చేసిన అల్లరి, తరగతి గదిలో పొందిన జ్ఞానం, పాఠశాలలోని అనుభవాలను ఒక్కొక్కటి గుర్తు చేసుకున్నారు.సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆడి పాడి సందడి చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహంకాళి బుచ్చయ్య, ఉపాధ్యాయులు తండ ప్రభాకర్, ధరావత్ కిషన్ నాయక్, ఇట్టి సోమిరెడ్డి, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఎంపీనీ వెంటనే అరెస్ట్ చేసి శిక్షించాలి

ఐద్వా నాయకురాలు రత్నమాల



నవతెలంగాణ-మట్టేవాడ

మల్ల యోధులు భారతదేశానికి బంగారు పథకాలు సాధించి భారతదేశ కీర్తిని చాటి చెప్పిన రెజ్లర్లపై బిజెపి ఎంపి బ్రిజ్ భూషణ్ చరణ్ సింగ్ అత్యున్నత బాధ్యతలో ఉండి కూడా మానవ మృగంలా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడడం పై భారత మాత సిగ్గుతో తలదించుకుంటుందని ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి నలిగంటి రత్నమాల అన్నారు. రెజ్లర్లు ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద నెల రోజులుగా దీక్షలు చేస్తున్న పట్టించుకోని దేశ ప్రధాని మోడీ బేటి బచావో బేటి పడావో అంటూ గొప్ప గొప్ప నినాదాలు చేస్తూనే రెజ్లర్ గోడు పట్టించుకోకపోవడం సరైంది కాదని ఇప్పటికైనా స్పందించి దోషి బ్రిజ్భూషన్ చరణ్ సింగ్‌ని అన్ని బాధ్యతలు నుంచి తొలగించి బిజెపి ప్రాథమిక సభ్యత్వం నుంచి బహిష్కరించాలని ఐద్వా డిమాండ్ చేస్తుంది. ఈ నిరసన ధర్నాలో ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి నలిగంటి రత్నమాల, మానస తడక జి.రమ, ఎం.లత, శ్రావణి, ఎండి నాహీద్ పాల్గొన్నారు.

నేడు పర్యాటక పనులపై సమీక్ష

హాజరుకానున్న మంత్రి, కలెక్టర్

నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని పాలకుర్తి, బమ్మెర, వల్మిడి గ్రామాల్లో జరుగుచున్న టూరిజం ప్యాకేజీలో జరుగుతున్న పర్యాటక పనుల అభివృద్ధి పై సమీక్ష నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ నల్ల నాగిరెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరుగుతున్న పర్యాటక పనుల సమీక్ష సమావేశానికి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయి హాజరవుతున్నారని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు సమయపాలన పాటించి సకాలంలో హాజరు కావాలని కోరారు.

విద్యా ఉద్యోగ ఉపాధి అవకాశాలపై పోరాడుదాం

టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు చుంచు శ్రీశైలం



నవతెలంగాణ-గూడూరు

విద్యా ఉద్యోగ ఉపాధ్యాయ అవకాశాలపై పోరాడుదాం అని టిపిటిఎఫ్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు చుంచు శ్రీశైలం అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోనీ ఆర్యవైశ్య సంఘం హాల్‌లో ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ మహబూబాబాద్ జిల్లా ప్రథమ సభను పివైఎల్ జిల్లా అధ్యక్షుడు రణధీర్ అధ్యక్షతన నిర్వహించారు. మహాసభకు ముందుగా పివైఎల్ జెండాని ఆవిష్కరించి ఉద్యమంలో అసువులు బాసిన అమరవీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ర్యాలీ అనంతరం టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీశైలం మాట్లాడుతూ దోపిడీ పీడన సామ్రాజ్యవాద పీడనకు ఆధిపత్యానికి వ్యతిరేకంగా కామ్రేడ్ చేగువేరా, భగత్‌సింగ్, అల్లూరి సీతారామరాజు, లాంటి వారు ఎన్నో త్యాగాలు చేశారని, వారి త్యాగాల ఫలితంగా విప్లవోద్యమానికి పునాదిగా నిలిచారు. దేశాన్ని కులం మతం పేరుతో ఆర్ఎస్ఎస్ బిజెపిని దేశాన్ని రెండుగా విడదీసే ప్రయత్నం చేస్తుందన్నారు.కేంద్ర ప్రభుత్వం కూడా అదేవిధంగా దేశ సంపదను సామ్రాజ్యవాద పెట్టుబడి దారి కంపెనీలకు కారు చౌకగా అమ్ముతూ హిందూ మతం నాదాన్ని యువకుల మెదల్లోకి చొప్పించి పంచాయితీ సంస్కృతిని విచ్చలవిడిగా ప్రోత్సహిస్తుందని ఆరోపించారు. ప్రతి సంవత్సరం కోటి ఉద్యోగాలు ఖాళీ అవుతున్న ఉద్యోగాలను భర్తీ చేయడం లేదని, యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయన్నారు. నోటిఫికేషన్లను విడుదల చేస్తూ మరోపక్క పేపర్ లీకేజీలను చేసిఉద్యోగాలు ఇవ్వకుండా కుట్రపూరితంగా బిఆర్ఎస్ ప్రభుత్వం బాధ్యతారాహిత్యంగా పాలిస్తున్నాయన్నారు. అనంతరం మహబూబాబాద్ జిల్లా ప్రగతిశీల జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో ప్రగతిశీల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేందర్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ మహబూబాద్ జిల్లా కార్యదర్శి గౌని ఐలన్న, పివైఎల్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలకంటి రాజేందర్, పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి ఓకే పద్మ, గుజ్జు దేవేందర్, బూర్కా వెంకటయ్య, గజ్జి లింగన్న, పుల్లన్న కొట్టెం అచ్చన్న నాయకులు పాల్గొన్నారు.

పేదలను కాదని కార్పొరేట్ కంపెనీలకు భూమిని కట్టబెడుతున్నారు

నవతెలంగాణా-మట్టెవాడ



గతంలో దళితులకు పంపిణీ చేసిన భూమిని అభివృద్ధి పేరుతో వెనక్కిలాగేసుకుంటూ దళితులు సాగు చేసుకుంటున్న భూమిని గుంజుకుంటున్నారనీ. సెజ్‌ల పేరుతో లక్షల ఎకరాలు కార్పొరేట్లకు కట్టబెట్టే విధానం ప్రభుత్వాలు అమలు చేస్తున్నారని దళిత హక్కుల పోరాట సమితి (డిహెచ్‌పిఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ అన్నారు. హంటర్ రోడ్ కన్వెన్షన్‌లో దళిత హక్కుల పోరాట సమితి వరంగల్ జిల్లా ప్రథమ మహాసభలు సంఘీ ఎల్లెందర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, దళితులకు వంద గజాల ఇళ్ల స్థలం ఇవ్వటానికి వెనుకంజ వేస్తున్నదనీ, పైగా ఎక్కడైనా ప్రభుత్వ స్థలాల్లో ఇళ్లు వేసుకుంటే బలవంతంగా పీకేస్తున్నారని అన్నారు. ఈ పరిస్థితుల్లో ఒకే ఇంట్లో రెండు మూడు కుటుంబాలు ఇరుక్కుని సర్దుకుంటున్నయని దళితులు నివసించే ప్రాంతాలు సగటు గ్రామాభివృద్ధితో పోలిస్తే వెనుకబడి ఉన్నాయని అన్నారు. నాసిరకం రోడ్లు, నీటి కొరత, పేరుకుపోయిన చెత్తాచెదారంతో మురికి కేంద్రీకృతమై దోమలు విలయతాండవం చేయడంతో వ్యాధుల బారిన పడుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలు నాసిరకంగా ఉన్నాయని వీటిల్లో చదివే వారిలో అత్యధికులు దళితులే అని అన్నారు. ఒకటి అర ఉపాధ్యాయులతో ఇవి నత్తనడకన నడుస్తున్నాయని, ఇక నాణ్యమైన విద్యను ఊహించను కూడా లేమని అన్నారు. ఈ దుస్థితిలో ఉన్న దళితవాడలు అభివృద్ధి కావాలంటే ప్రత్యేక నిధులివ్వకుండా సాధ్యం కాదని, 1980ల్లో తెచ్చిన ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక నియమాల ప్రకారం జనాభా నిష్పత్తి ప్రకారం నిధులు కేటాయించాలి, కానీ అలా చేయడం లేదు. గత అనేక బడ్జెట్‌లలో కేటాయించిన అరకొర నిధులు కూడా ఖర్చు పెట్టకుండా దారి మళ్లిస్తూ గతంలో పంపిణీ చేసిన భూములను అభివృద్ధి పేరుతో దళితులకు దూరం చేసి కార్పోరేట్ కంపెనీలకు కట్టబెడుతున్నారని ఆయన అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా దళితులు సాగు చేసుకుంటున్నా అసైన్డ్ భూములకు ధరణి పట్టా పాస్ బుక్కులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తదనంతరం రెండవసారి జిల్లా అధ్యక్షులు సంఘీ ఎలేందర్‌ను ప్రధాన కార్యదర్శిగా జన్ను రవి ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఈ సమావేశంలో గన్నారపు రమేష్, జాన్ పాల్, బత్తుల సుప్రియ, మహేష్, మైదం యాకయ్య, జన్ను రాజు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు గుడిసె వాసుల వినతి



శివనగర్ గుడిసేవాసుల భూపోరాట కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం శివనగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ గుడిసేవాసులు మర్యాదపూర్వకంగా కలిసి జీవో 58 ద్వారా 321సర్వే నంబర్‌లో నున్న ప్రభుత్వ స్థలాన్ని అర్హులైన నిరుపేద గుడిసేవాసులందరికి పట్టాలను అందించాలని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ వినతిపత్రం అందజేశారు.

కొనుగోలు కేంద్రాలలో సమస్యలు తలెత్తకుండా చూడాలి


నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



నవతెలంగాణ-ఖానాపురం

మండలంలో రైతుల సౌకర్యార్థం పిఎసిఎస్ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు పర్యవేక్షించాలని స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం మండలంలోని దాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మిక తనిఖీ తనిఖీ చేశారు. అనంతరం ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యాన్ని దిగుమతి చేసుకోవడం, రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను రైతులను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం తరలింపు కోసం అత్యవసరమైతే రైతులు ప్రయివేటు, స్వంత వాహనాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ధాన్యం తరలింపులకు ప్రైవేటు, సొంత వాహనాలకు రవాణా ఖర్చు నేరుగా రైతుకు అందజేస్తామని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు అధికారులకు సహకరించి త్వరితగతిన కొనుగోలు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని రైతులకు తెలిపారు. ఎమ్మెల్యే వెంట ఓడిసిఎంఎస్ చైర్మన్ రామస్వామి నాయక్, ఎంపిపి వేములపల్లి ప్రకాష్ రావు, వైస్ ఎంపిపి రామ సహాయం ఉమారాణి ఉపేందర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ గొర్రె కవితా రవి ఉన్నారు.

వరంగల్ వెస్ట్ నియోజకవర్గ కో-ఆర్డినేటర్‌గా సతీష్



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

వరంగల్ వెస్ట్ నియోజక వర్గ కో-ఆర్డినేటర్‌గా డివిజన్ కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి కొలిపాక సతీష్‌ను నియమిస్తున్నట్లు ఏఐసీసీ ఉత్తర్వులు జారీ చేశారు. ఈమేరకు ఆదివారం నియోజక వర్గ కేంద్రంలో సతీష్ విలేకరులతో మాట్లాడుతూ ఎన్ఎస్‌యూఐ అధ్యక్ష పదవి నుంచి ఉమ్మడి జిల్లాలో జిల్లా ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్షులుగా, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కో-ఆర్డినేటర్‌గా పార్టీలో అనేక పదవుల్లో పని చేసినట్లు వివరించారు. దాదాపు 24ఏండ్ల నుంచి కాంగ్రెస్ పార్టీలో చురుకైన పాత్ర పోషించిన తనకు ఈ అవకాశం కల్పించినందుకు కాంగ్రెస్ ప్రముఖులు, దేశ, రాష్ట్ర నాయకులకు సతీష్ కృతజ్ఞతలు తెలిపారు. తన నియామకానికి సంబంధించి మరింత బాధ్యతను పెంచిందని అన్నారు.

నవతెలంగాణ
హనుమకొండ, భూపాలపల్లి, ములుగు
సోమవారం 29 మే 2023

నేడు హనుమకొండ జిల్లా ప్రజావాణి కార్యక్రమం రద్దు

జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

నవతెలంగాణ-సుబేదారి

ప్రతీ సోమవారం సోమవారం రోజు జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల నేపథ్యంలో ప్రజావాణి నీ రద్దు చేస్తున్నట్లు తెలిపారు.కావున ప్రజలు ఎవరు రేపు తమ ఫిర్యాదులను అందజేసేందుకు కలెక్టరేట్ కార్యాలయమునకు రావద్దని కలెక్టర్ ప్రకటన లో వెల్లడించారు.

పలిమెల, పంకెన గ్రామాల్లో కల్వర్టులను తనిఖీ

నవతెలంగాణ-మహాదేవపూర్



మహాదేవపూర్ ఉమ్మడి మండలం , పలిమెల పంకెన గ్రామాలలో కల్వర్టులను ఆదివారం పోలీసులు తనిఖీ చేశారు. పెట్రోలింగ్‌లో భాగంగా పలిమెల ఎస్సై అరుణ్ కుమార్ ఈ తనిఖీలు చేపట్టారు. గ్రామ శివారులలో రోడ్ లకి ఇరువైపులా విస్తత తనిఖీలు నిర్వహించారు.అలాగే మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలు కావడంతో ముందు జాగ్రత్తలో భాగంగా సిబ్బందితో తనిఖీలు నిర్వహించడం జరిగింది. మావోయిస్ట్ ల దుశ్చర్యలను పసిగట్టి వాటిని నిర్మూలించేందుకు ముమ్మర తనిఖీలు చేపడుతున్నట్టు ఎస్సై తెలిపారు. ఎస్సై అరుణ్ వెంట సివిల్, స్పెషల్ పార్టీ సిబ్బంది ఉన్నారు.

దళారుల చేతికి రైతుల ధాన్యం !

తక్కువ ధరకు రైతుల వద్ద కొని
కొనుగోలు కేంద్రాలకు విక్రయం...
తూకాలు, ధరల్లోను భారీవ్యత్యాసం
నష్టపోతున్న అన్నదాతలు

నవతెలంగాణ - కాటారం



కాటారం మండలంలోని దామరకుంట, విలాసాగర్, జాదురావుపేట, ధర్మసాగర్, గుండ్రాత్‌పల్లి గ్రామాల్లో కొనుగోళ్లకు దళారుల హంగామా చేస్తున్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో నెలకొన్న లారీల కొరత, కాంటాల జాప్యం దళారులకు వరంగా మారుతున్నాయి. రైతుల దగ్గర తక్కువ ధరకు కొనుగోలు చేసి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించేందుకుగాను ఏర్పాటు చేసుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. దళారులు, మిల్లర్లు కొనుగోలు చేసిన ధాన్యాన్ని తామే కొన్నట్లు రికార్డులు రాసుకుని ప్రభుత్వం నుంచి కమిషన్లు తీసుకోవడానికే మ్యాక్స్, డీసీఎంఎస్ కేంద్రాలు పరిమితమయ్యాయి. దీని వల్ల ఒక్కొక్క రైతు వేలాది రూపాయలు నష్టపోతుండగా దళారు లక్షలు వెనుకేసుకుంటున్నారు. ప్రభుత్వం రైతులకు రెండు వేలకు పైగా మద్దతు ధర వేసిస్తున్నప్పటికీ రైతులు మాత్రం దళారులను ఆశ్రయించే పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం రైతుల కోసం మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. సకాలంలో రైతులకు డబ్బు లు అందడం లేదని కొంతమంది రైతులు దళారులను ఆశ్రయించి తక్కువ ధరకు అమ్ముకుంటున్నారు. రైతుల అవసరాలను ఆసరాగా చేసుకుంటున్న దళారులు డబ్బులు వెంటనే చెల్లిస్తామంటూ ఆశ చూపించి క్వింటాల్ కు 1700 నుండి 1800 వరకు దళారులు కొనుగోలు చేసుకుంటున్నారు. తిరిగి దళారి వ్యాపారుల ధాన్యాన్ని మొత్తాన్ని ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రానికి తరలిస్తున్నారు. రూ.2000పైగా మద్దతు ధరను దళారులు తీసుకుంటున్నారు. రైతు నుండి ధాన్యాన్ని సేకరించి అమ్ముకుంటే క్వింటాలుకు రూ.300 నుండి రూ.400 వరకు లాభం వస్తుంది. అందుకే దళారులు డబ్బులు అవసరం ఉన్న రైతులను సంప్రదించి వారీ ఆసరాను సొమ్ము చేసుకుంటున్నారు. ప్రభుత్వం ఇలాంటి వారిపై తగిన చర్యలు తీసుకొని పెద్ద ఎత్తున తీసుకువచ్చే దళారులపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దళారులను కట్టడి చేసి రైతులకు న్యాయం చేయాలని పలువురు కోరుతున్నారు. రైతుల నుండి తీసుకుంటున్న ధాన్యానికి త్వరలోనే డబ్బులు చెల్లించే విధంగా అధికారులు చొరవ చూపాలి అన, అప్పుడే ధాన్యం పక్కదారి పట్టకుండా నేరుగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రానికి తీసుకు వస్తారని, లేదంటే ఇలాగే ధాన్యం మొత్తం దళారుల పాలు అయ్యా అవకాశాలు ఉన్నాయని వాపోతున్నారు.

రైతుల పట్ల చైతన్యం లేదు..కార్యక్రమాలు లేవు !

ప్రారంభానికి నోచుకోని
మన తెలంగాణ-మన వ్యవసాయం

నవతెలంగాణ-మల్హర్‌రావు



పంటల సాగులో రైతులకు సలహాలు, సూచనలు ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్వహించే మన తెలంగాణ-మన వ్యవసాయం కార్యక్రమం నిలిచిపోయింది. సాగులో మేలకువలు, యంత్ర రాయితీ,పంటల బీమా తదితర అంశాలపై గతంలో సదస్సులు నిర్వహించేవారు. ఆరేళ్లుగా రైతులకు వ్యవసాయ అధికారులకు మధ్య దూరం పెరిగి వారికి సూచనలు, సలహాలు కరువైయ్యాయి.రైతులను సాగుకు సన్నద్ధం చేసేందుకు ప్రభుత్వం , మన తెలంగాణ-మన వ్యవసాయం, పేరిట రైతు చైతన్య యాత్రలు నిర్వహించేవారు.గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శి, మండల వ్యవసాయ విస్తీర్ణ అధికారులు కార్యక్రమ నిర్వహణకు బాధ్యత చేపట్టేవారు.

ఆధునిక పద్దతులపై అవగాహన కరువు

ఆధునిక పద్దతులపై అవగాహన లేకపోవడంతో వేసవి సాగులో ఓకేరకం పంట అధిక మోతాదులో రసాయన ఎరువులు వాడుతూ రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. గమనించిన రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అవగాహన కల్పించేందుకు ప్రతి సంవత్సరం ఏప్రిల్,మే నెలల్లో వ్యవసాయ శాఖ అధికారులు రైతు చైతన్య యాత్రల పేరిట గ్రామాలకు వెళ్లి రైతులకు సాగులో మెలకువలపై అవగాహన కల్పించేవారు. అధికారులు బందాలుగా ఏర్పడి గ్రామాలకు వెళ్లి ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు అంశాల వారిగా అవగాహన కార్యక్రమాలు చేపట్టి రైతుల సంతకాలు సేకరించేవారు.ఇందులో భాగంగా భూసార పరీక్షలపై అవగాన, పంటల మార్పిడి, పంటలకు మద్దతు దరలేనప్పుడు ధాన్యం గోదాముల్లో నిల్వలు చేయడం దానిపై రుణం పొందే విధానం వర్షాభావ పరిస్థితులకు అనుగుణంగా సాగు చేయాల్సిన పంటలు, రుణాల సద్వినియోగం, పంటలను ఆశించే చీడ,పిడల నివారణ, కరువు కోరల్లో చిక్కుకున్నప్పుడు పాడి పశువుల అభివద్ధి, పశు సంవర్ధక శాఖ రాయితీలు,విత్తనోత్పత్తికి ప్రోత్సాహం, విద్యుత్ వినియోగం తదితర విషయాలపై అధికారులు అవగాహన కల్పించేవారు. కానీ ప్రభుత్వం వాటి ఊసేలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రైతు వేదికలు నిర్మించినా...

ఏఈఓ కేంద్రంగా నిర్మించిన రైతువేదికలు నిరుపయోగంగా మారాయి. వాటిలో రైతులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి వారికి సలహాలు, సూచనలు ఇవ్వాలి. కానీ, అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు వాపోతున్నారు. రైతుల యాత్రలు నిరంతరంగా సాగేవి. కానీ రైతు వేదికల్లో ఇవేమీ జరగడం లేదని, అన్ని శాఖల అధికారులు రావడం లేదని విమర్శలున్నాయి.

ఆర్భాటాలు ఎక్కువ... ఆచరణ తక్కువ !

నవతెలంగాణ-మహదేవపూర్



రాష్ట్రంలో ఎన్నికలు సమీపిస్తున్న వేళ మంథని నియోజకవర్గం లో నాయకులు శుభ అశుభ కార్యక్రమంలో బిజీబిజీగా ఉన్నారు. ఏ చిన్న కార్యక్రమమైనా నాయకులు ప్రజల వద్దకు వెళ్లి పరామర్శిస్తూ తమ వైపు తిప్పుకునే పనిలోపడ్డారు. మంథని నియోజకవర్గంలోని వివిధ పార్టీల ప్రముఖ నాయకులు గత కొంతకాలంగా నియోజకవర్గ కుటుంబాలలో ఎలాంటి చిన్న కార్యక్రమాలు జరిగిన అక్కడికి వెళ్లి పరామర్శిస్తూ మేమున్నామంటూ హామీలు గుప్పిస్తూ ప్రజలను ఆకర్షిస్తున్నారు. దీనికి తోడు ఎమ్మెల్యే టికెట్ ఆశిస్తున్న కొందరు పరామర్శలతో పాటు తమకు తోచిన విధంగా సహాయం అందిస్తూ ప్రజల ను ఆకర్షిస్తుండడంతో ప్రజల్లో వివిధ రకాల ఆలోచనలను రేకెత్తిస్తున్నారు.తామేమీ తక్కువ తిన్నామా అన్నట్లు ప్రజలు నాయకులతో సమానంగా వ్యవహరిస్తూ తమ వద్దకు వచ్చిన ప్రతీ నాయకునితో కలుపుగోలుగా ఉంటూ సామరస్యంగా వ్యవహరిస్తున్నారు. ఇదిలా ఉంటే ఒకే కుటుంబంలో నలుగురు అన్నదమ్ములుంటే నలుగురు నాలుగు పార్టీలలో పనిచేస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఎవరిని నమ్మాలి అనే ప్రశ్నలు ప్రజల్లో తలెత్తుతున్నాయి. ఎన్నికల ముందు ఆత్మీయ సభలని, ఆత్మగౌరవ సభలన్తే సమావేశాలు ఏర్పాటు చేసి కులాల వారీగా ఓటర్లను పిలిచి విందులు, వినోదాలు చేయడం రాష్ట్రంలో ప్రతి ఎన్నికల ముందు ఓ తంతు జరుగుతున్నది. ఇచ్చిన హామీలు, చెప్పిన అంశాలు దాటవేస్తూ పదేపదే వాయిదాలు వేస్తున్న పాలకులు ఓటర్లకు అరచేతిలో వైకుంఠం చూపించి ఎన్నికల్లో లబ్ధి పొందే ప్రయత్నం చేస్తున్నారు. కుల సంఘాల నాయకులకు, పార్టీలో ఉన్న వివిధ కుల సంఘ నాయకులకు గిరాకీ బాగా ఉంటున్నది తప్పితే ఆయా వర్గాల సంక్షేమ లక్ష్యం నెరవేరడం లేదు. ఓటర్ల పేరిట నాయకులే ఎవరికి దొరికినంత వాళ్ళ ప్రయోజనం పొందుతున్నారు. వీళ్లంతా పార్టీకి ఓట్ల సమీకరణలో కూత పిట్టలుగా ఉపయోగపడుతున్నారు.అనేక హామీలు ఇచ్చి, వాగ్దానాలు చేసి ఓట్లు వేయించుకొని అధికారం అనుభవించిన నాయకులు ఇప్పుడు ఎన్నికలు దగ్గర పడే సరికి మళ్లీ ప్రజల వద్దకు వస్తున్నారు. పరామర్శలు, ఆత్మీయ సమావేశాల పేరుతో మచ్చిక చేసుకునే ప్రయత్నం చేయబోతున్నారు. ప్రజలు నేతల కుయుక్తులను గుర్తించాలని, విద్య, వైద్యం, ఉపాధి, రుణమాఫీ, ఇండ్ల పంపిణీ తదితర సమస్యలపై నిలదీయాల్సిన అవసరం ఉందని పలువురు పేర్కొంటున్నారు.



మల్లంపల్లి మహిళ కాంగ్రెస్ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మల్హర్‌రావు

జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు,శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు ల ఆదేశాల మేరకు మండల మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొండ రాజమ్మ ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని మల్లంపల్లి గ్రామశాఖ మహిళ కమిటీ వేయడం జరిగిందని తెలిపారు. గ్రామ శాఖ మహిళ అధ్యక్షురాలుగా పిట్టల కోమలత, ఉపాధ్యక్షురాలుగా అంగోతు సమ్మక్క, ప్రధాన కార్యదర్శిగా పాలకుర్తి స్వాతి,కోశాధికారిగా భుచ్య లత, కార్యదర్శిగా ప్లకుర్తి సునీత, ప్రచార కార్యదర్శిగా బానోత్ లలిత, గౌరవ అధ్యక్షురాలుగా పూజారి తిరుమల తోపాటు ఐదుగురు కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో కాటారం మండల మాజీ జెడ్పీటీసీ,రాష్ట్ర టీపీసీవి మహిళ కార్యదర్శి, ములుగు జిల్లా ఇంచార్జి అంగోత్ సుగుణ,జిల్లా అధికార ప్రతినిధి అజ్మీరా జంపయ్య, గ్రామ సర్పంచ్ అజ్మీరా ప్రేమలత, ఉపసర్పంచ్ స్వప్న, గ్రావ శాఖ అధ్యక్షులు చుంచుల ఓదెలు, యూత్ అధ్యక్షుడు పాలకుర్తి విష్ణు తదితరులు పాల్గొన్నారు.



చదువుతోనే సమాజంలో గౌరవం

ప్రతిభ విద్యార్థులకు కేజీకేఎస్ సన్మానం

నవతెలంగాణ- ములుగు

విద్యార్థులు ఉన్నతచదువులు చదువుకొని శిఖరాలు అందుకోవాలని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్, జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ విద్యార్థుల కు పిలుపు నిచ్చారు.జిల్లా కేంద్రంలోని రిటైర్డ్ కార్యాలయంలో కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం పదవ తరగతిలో 9.0. నుండి పైన ఇంటర్ లో 950 కి పైన మార్కులు సాధించిన ప్రతిభ గల గౌడ విద్యార్థిని, విద్యార్థుల ను ఘనంగా సన్మానం చేసి మెమెంటోస్ అందించారు. ఈ సందర్భంగా రవిగౌడ్ మాట్లాడుతూ ఈ పోటీ ప్రపంచంలో చదువు కుంటేనే గౌరవం ఉంటుందని అన్నారు. చదువుతు సమాజాన్ని అధ్యయనం చేయాలనీ శాస్త్రియ అవగాహనా పెంచుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో కేజీకేఎస్ జిల్లా కమిటీ సభ్యులు గుండెబోయిన శ్రీహరి గౌడ్,కక్కెర్ల కిషన్ గౌడ్, మోటాపోతుల సురేందర్ గౌడ్, రామగోని రవికుమార్ గౌడ్ తో పాటు 10 మంది విద్యార్థి ని విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో రైతు మృతి

నవతెలంగాణ- దామెర

దామెర పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం రోజున నడి కూడా మండలం కంట ఆత్మకూర్ గ్రామానికి చెందిన పెసరబోయిన చంద్రు 48 తన వరి ధాన్యాన్ని దుర్గంపేట శివారులోని మణికంఠ రైస్ మిల్లుకు తీసుకొని వచ్చాడు .ధాన్యం కాంటాలు శనివారం రాత్రి అయ్యే అవకాశం లేకపోవడంతో అప్పుడే ఇంటికి వెళుతున్న రామకృష్ణాపూర్ కు చెందిన మరో ట్రాక్టర్ ఎక్కి ఇంటికి బయలుదేరాడు. ఈ క్రమంలో ఊరుగొండ శివారు లోనీ ఎస్ఆర్ఎస్పీ కాల్వ వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న గుర్తు తెలియని లారీ వేగంగా వచ్చి ఢీకొట్టింది. దీంతో చంద్రుతో పాటు డ్రైవర్ కు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే 108 లో ఎంజిఎం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందాడు. మృతిని భార్య ప్రమీల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ఎస్ఐ రాజేందర్ దర్యాప్తు చేస్తున్నారు.

నియోజకవర్గమే నా దేవాలయం,ప్రజలే నా దేవుళ్ళు

ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య.

నవతెలంగాణ-ధర్మసాగర్



నియోజకవర్గమైన దేవాలయం ప్రజలే నా దేవుళ్ళని ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు.ఆదివారం ధర్మసాగర్ మండల క్లస్టర్-2 ఆత్మీయ సమావేశం మండలంలోని కరుణాపురం గ్రామంలోని ఆర్కే గార్డెన్స్ లో పార్టీ మండల అధ్యక్షుడు మునిగిల రాజు అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథులుగా రాష్ట్ర శాసన మండలి డిప్యూటి చైర్మన్ బండ ప్రకాష్,ఎమ్మెల్యే రాజయ్య పాల్గొని మాట్లాడారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ గడ్డ పై ఎగిరిదే గులాబీ జెండా అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళాలని పార్టీ శ్రేణులకు సూచించారు. జూన్ 2 , 2023 నుండి పదివసంతాల తెలంగాణ ఆవిర్భావ వేడుకలు నియోజకవర్గంలో 21 రోజుల పాటు ఘనంగా నిర్వహిస్తామన్నారు. ఇందుకు ప్రతి కార్యకర్త ముందుకు రావాలని పిలుపునిచ్చారు.విశ్వాసం పొందిన పార్టీలనే ప్రజలు ఎన్నుకుంటారని బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాకే రాష్ట్రం అభివృద్ధి చెందిందన్నారు. సమాజ సంక్షేమమే లక్ష్యంగా కేసీఆర్ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నిన్న కవిత రెడ్డి,జడ్పీటీసి పిట్టల శ్రీలత సత్యనారాయణ, మార్కెట్ వైస్ చైర్మన్ కాలేరు కరంచంద్, వైసిపి బండారు రవీందర్, మండల అధికార ప్రతినిధి రావుల వెంకటరెడ్డి, కర్ర సోమిరెడ్డి, బొడ్డు సోమయ్య,మండల ఇంచార్జ్‌లు, ముఖ్య నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు,ఇతర ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, నియోజకవర్గ కోఆర్డినేటర్స్,మండల కోఆర్డినేటర్స్, మహిళ నాయకులు , గ్రామాశాఖల అధ్యక్షులు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి అందరు సహకరించాలి

నవతెలంగాణ-ధర్మసాగర్



శ్రీ ముఖ్యనాథస్వామి దేవాలయ అభివృద్ధికి అందరూ సహకరించాలని తెలంగాణ రాష్ట్ర విశ్వహిందూ పరిషత్ సాయి కార్యదర్శి డాక్టర్ రావినూతల శశిధర్ అన్నారు. ఆదివారం మండలంలోని ముప్పారం గ్రామంలో గ్రామ ఉద్యోగుల ఆత్మీయుల సమ్మేళన కార్యక్రమం దేవాలయ కమిటీ చైర్మన్ శివసాని ప్రవీణ్ రవీంద్ర ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. ముఖ్యనాథస్వామి దేవాలయ అభివృద్ధి కోసం అందరూ ఐకమత్యంగా ఉండి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మహా శివలింగం పునఃప్రతిష్ఠ త్వరలో నిర్వహించాలని, ఈ కార్యక్రమం కోసం అందరూ సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ మహా నగర మఠ మందిర్ చిరు ప్రసాద్,దేవాలయ కమిటీ చైర్మన్ శివసాని ప్రవీణ్ రవీంద్ర, మాజీ ఎంపీటీసీ మేకల విజయ్ కుమార్, గౌరవ సలహా దారులు గడ్డం రాజయ్య, గొట్టి ముక్కుల సురేష్, ఉద్యోగులు కాసగొని ఉప్పలయ్య, దోమల భిక్షపతి, యాటల శ్రీనివాస్ హన్మకొండ లింగరావు, భీం రావు, కందిమల్ల నవీన్, భరత్, మామిడాల రాంచందర్, పరకాల రాజమౌళి, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుకు మోక్షం ఎప్పుడో....?

వాహనదారుల కష్టాలు తీరేది ఎన్నడో

నవతెలంగాణ - శాయంపేట



శాయంపేట ఆత్మకూర్ మండలాలను కలుపుతూ మంజూరైన డబల్ రోడ్డు నిర్మాణం శాయంపేట గ్రామంలో నిలిచిపోయింది. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి రోడ్డు నిర్మాణంలో ఇల్లు కోల్పోతున్న వారికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని హామీ ఇవ్వడంతో, ఎట్టకేలకు స్వచ్ఛందంగా ఇండ్లు కూల్చి వేసుకున్నారు. విద్యుత్ స్తంభాల తొలగింపు కోసం గ్రామపంచాయతీ నుండి 6,45,000 నిధులు మంజూరు చేయగా, ఇటీవల విద్యుత్ స్తంభాల క్రమబద్ధీకరణను అధికారులు చేపట్టారు. రోడ్డు నిర్మాణానికి టెండర్ దక్కించుకున్న సంబంధిత కాంట్రాక్టర్ కంకర వేసి రోలింగ్ చేయించి వదిలిపెట్టారు. ఈ క్రమంలో ఆత్మకూరు నుండి వచ్చే కార్లు, భారీ వాహనాలు పాత పోలీస్ స్టేషన్ మూలమలుపు వద్ద రోడ్డు పెద్దగా ఉందని భావించి డ్రైవింగ్ చేస్తుండడంతో పక్కనే ఉన్న కాలువలో వాహనాల టైర్లు దిగబడుతున్నాయి. ప్రతిరోజు రెండు నుండి మూడు వాహనాలకు ఇదే పరిస్థితి నెలకొంటుందని గ్రామస్తులు తెలపడం గమనార్హం. మూలమలుపు వద్ద వాహనాలు నెమ్మదిగా రావడంతో ప్రాణా నష్టం జరగడం లేదని, అతివేగంగా వస్తే వాహనాలలో ప్రయాణిస్తున్న వారి పరిస్థితి ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా గండ్ర దంపతులు ప్రత్యేక చొరవ తీసుకొని రోడ్డు పనులు పూర్తి చేసి ప్రజల కష్టాలు తొలగించాలని కోరుతున్నారు.

వేసవి సెలవుల్లోనే పదోన్నతుల ప్రక్రియ పూర్తి చేయాలి

ఎంఎస్పీ , ఎమ్మార్పీఎస్

నవతెలంగాణ - ములుగు



ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధత సాధన కోసం జూన్ 3 నుండి 12 వ వరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ఉమ్మడి జిల్లాల్లో మహాసభలు నిర్వహిస్తున్నామని , మాదిగ ప్రజలంతా పెద్ద ఎత్తున ఈ మహాసభల్లో పాల్గొని విజయవంతం చేయాలని ఎంఎస్పి ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంద కుమార్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్ పిలుపునిచ్చారు.ఆదివారం ములుగు జిల్లా కేంద్రంలో రిటైర్డ్ ఉద్యోగస్తుల భవనంలో ఉమ్మడి వరంగల్ జిల్లా మహాసభలకు సంబంధించిన కరపత్రాలు ఆవిష్కరించి వారు మాట్లాడారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధత సాధన ఉద్యమం కీలక దశకు చేరుకుందని అన్నారు. కొన్ని రోజులుగా ఎస్సీ వర్గీకరణను నిర్లక్ష్యం చేస్తూ వచ్చిన బీజేపీ కర్ణాటక ఎన్నికల సందర్భంగా ఆ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ చేస్తూ తీర్మానం చేయడం, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత పట్ల సానుకూల ప్రకటన చేయడం శుభపరిణామం అన్నారు. అయితే కేంద్ర ప్రభుత్వం ప్రకటనలకే పరిమితం కాకుండా ఆచరణలోకి వచ్చి రూట్ మ్యాప్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం దేశంలో ఎస్సీ వర్గీకరణ సాధించుకోవడానికి అనుకూలమైన వాతావరణం ఉందని , ఈ సమయంలో మాదిగ ప్రజలంతా ఏకమై ఉద్యమాన్ని ఉదతం చేద్దామని అన్నారు. ఊరూరా మాదిగ ప్రజలను కదలించడానికి ఉమ్మడి జిల్లా మహాసభలను నిర్వహిస్తున్నామని అన్నారు. జూన్ 4 వ తేదీన ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ఆడిటోరియం ప్రాంగణంలో ఉమ్మడి వరంగల్ జిల్లా బహిరంగ సభను నిర్వహిస్తున్నామని అన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ పాల్గొంటారని, విజయవంతం చేయాలని, ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామం నుండి మాదిగ, ఉప కులాల ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా ఇన్చార్జి ఇరుగు పైడి, మహాజన సోషలిస్టు పార్టీ రాష్ట్ర నాయకులు నెమలి నరసయ్య మాదిగ, నియోజకవర్గ ఇన్చార్జి వావిలాల స్వామి, జిల్లా సీనియర్ నాయకులు మడిపల్లి శ్యాంబాబు మాదిగ, మహాజన సోషలిస్ట్ పార్టీ ములుగు పట్టణ అధ్యక్షుడు మరాఠీ రవీందర్ మాదిగ పాల్గొన్నారు.

పైప్ లైన్ మరమ్మత్తు పనులు పూర్తి చేయాలి

నేడు అండర్ రైల్వే జోన్
ప్రాంతంలోని
32 33, 39,40 డివిజన్‌లో
నీటి సరఫరా బంద్
ఎయిర్ వాల్ మరమ్మత్తులను
పరిశీలించిన మేయర్

నవతెలంగాణ-కాజీపేట



ప్రధాన పైప్లైన్ మరమ్మత్తులు వేగవంతంగా పూర్తి చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. కడిపికొండ రాజీవ్ గృహకల్ప ప్రాంతంలో కారు ఢీకొట్టడం వలన పగిలిన ధర్మసాగర్ 60 ఎం.ఎల్.డి ప్రధాన నీటి సరాఫరా పైప్లైన్ ఎయిర్ వాల్ ను ఆదివారం రాత్రి మేయర్ పరిశీలించి త్వరితగతిన మరమ్మ తులను పూర్తి చేయాలని అన్నారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ మరమ్మత్తులు జరుగు తున్న నేపథ్యంలో నేడు అండర్ రైల్వే జోన్ ప్రాం తంలోని 32, 33, 39, 40 డివిజన్లోని ఎస్ఆర్ఆర్ తోట, పెరుగువాడ, కరీంబాద్, భగత్ నగర్, జ్యోతి నగర్, డీకే నగర్, కాశి కుంట, ఉర్స్, జన్మభూమి జంక్షన్, ఏకశీలా నగర్, శాంతి నగర్, తదితర ప్రాంతాల్లో నీటి సరఫరా నిలిపివేయడం జరిగిందని ప్రజలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బల్దియా ఈఈ శ్రీనివాస్,ఏఈలు ముజమ్మిల్, వెంకటేశ్వర్లు, లైన్మెన్లు ఉన్నారు.



పురుషోత్తం రెడ్డికి డిసిసిబి మాజీ చైర్మన్

జంగా రాఘవరెడ్డి ఘన నివాళి

నవ తెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

కాంగ్రెస్ పార్టీ పిసిసి మెంబర్ వేం నరేందర్ రెడ్డి సోదరుడు వేం పురుషోత్తం రెడ్డి శనివారం జరిగిన యాక్సిడెంట్ లో మరణించగా ఆదివారం రోజున మాజీ డిసిసిబి చైర్మన్ జంగా రాఘవరెడ్డి హనుమకొండ లోని వేం నరేందర్ రెడ్డి స్వగృహానికి వెళ్లి వేం పురుషోత్తం రెడ్డి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి మనోధైర్యాన్ని అందించారు. వారి వెంట సీనియర్ కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు ఉన్నారు.







తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు 2014 - 2023 విజయవంతం కోసం మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హనుమకొండ కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్‌లో సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. అన్ని విభాగాల అధికారులు, పాలకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సుబేదారి

